సాగర్‌లో సీపీఎం ధర్నా

నీటి కోసం ఆందోళన
ఎర్త్‌డ్యాంపైకి చొచ్చుకెళ్లిన నేతలు

సాగర్ పైలాన్ పిల్లర్ వద్ద బైఠాయించిన సీపీఎం నేతలు 20

ఎర్త్‌డ్యాంపైకి వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

నల్లగొండ

మంగళవారం 29 ఆగస్టు 2017



20

ఆటల్లేక..!

పూర్తి స్థాయిలో లేని వ్యాయామ ఉపాధ్యాయులు

సరైన క్రీడామైదానాలు, సామగ్రి కరువు

నిధులు విడుదల చేయని ప్రభుత్వం

క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

7లో



(నల్లగొండ స్పోర్ట్స్)
విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకు ఆటలు ఉపయోగపడుతాయి. అంతేగాక వారి ఎదుగుదలకు కూడా దోహదం చేస్తాయి. ప్రతి పాఠశాలలో వ్యాయామ విద్య తప్పనిసరని పేర్కొంటున్న ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఆటస్థలాలు, సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను సమకూర్చలేదు. ఫలితంగా విద్యార్థులు వ్యాయామ విద్యకు దూరమవడమేగాక, క్రీడా నైపుణ్యమున్నా వారు పైస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్నారు.

గుర్రంపోడులో క్రీడాస్థలం లేక రెండు తరగతి గదుల మధ్య ఆటలాడుతున్న విద్యార్థులు

పాశ్చాత్య మోజులో మాతృ భాషకు తగ్గుతున్న ఆదరణ

ఉమ్మడి జిల్లాలో 'పది'లో తెలుగులో తప్పిన విద్యార్థులు 616 మంది

ఆంగ్ల మాధ్యమం వైపే మొగ్గుచూపుతున్న తల్లిదండ్రులు

నేడు మాతృభాషా దినోత్సవం

ఆపదలో అమ్మ భాష

జాతి, భాష పరస్పర ఆధారితలు. భాషకు అమ్మకు తేడా లేదు. అమ్మ జన్మనిస్తే.. భాష ఆ జన్మకు మాట, పలుకులు నేర్పి హోదా, హుందాతనాన్ని ఇస్తుంది. అదే మాతృభాష, అమ్మ భాష. మన అమ్మ భాష తెలుగు. పాశ్చాత్య మోజు, ఆంగ్లమాధ్యమంపై తల్లిదండ్రుల ఆసక్తి కారణంగా తెలుగు భాష ఆపదలో పడింది. కెరీరిజం పెరిగాక తెలుగులోని మాధుర్యం, పాండిత్యం మరుగున పడుతూ వస్తోంది. అప్పుడప్పుడు భాషా పరిరక్షణకు అడుగులు పడుతున్నా అధికారుల చిత్తశుద్ధి లేక అవి ముందుకు సాగడం లేదు. నేడు మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు పరిరక్షణకు మనమంతా ప్రతిన బూనుదాం...

స్ప్రెడ్‌లో...

నకిలీ డాక్యుమెంట్లు..

దొంగ రిజిస్ట్రేషన్లు

ఆ మూడు శాఖల్లో ఇంటి దొంగలు

వ్యవసాయ భూముల సర్వే నెంబర్లతో అక్రమ ప్లాట్లకు చట్టబద్ధత

శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై భూ దందాలు 2

విలువైన ప్రభుత్వ భూములు పరులపాలు

రైతు గుండె పగిలింది

పంట నష్టాన్ని చూసి కంటతడిపెడుతున్న నర్సింహ

నర్సింహ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

ఈయన పేరు ఆవుల నర్సింహ. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామం. ఆదివారం పిలాయిపల్లి కాల్వకు గండిపడటంతో 8 ఎకరాల పత్తి చేను నీటమునగడమేగాక ఇసుక మేట వేసింది. వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి కాపాడుకున్న పంటకు కళ్లెదుటే జరిగిన నష్టాన్ని చూసి ఇలా కంట తడిపెట్టుకున్నాడు. ఆశ పెట్టుకున్న పంట నిండా ముంచిందంటూ తీవ్ర మనోవేదనకు గురై సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇద్దరు రైతుల బలవన్మరణం 3

ఎనిమిది మంది 2

తహసీల్దార్ల బదిలీ

సమ్మెలోకి 6

'పుర' కార్మికులు

నిలిచిపోనున్న పారిశుధ్య సేవలు

సాంకేతికమక

సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు

అలంకారప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు 8

ఉదయం సస్పెన్షన్..

సాయంత్రానికి రద్దు

యాదాద్రిలో ఆరుగురు ఆలయ ఉద్యోగులపై వేటు మెయిన్‌లో..

ప్రతిభనే

నమ్ముకోవాలి

వదంతులకు ఆస్కారం లేదు

త్వరలో రాష్ట్ర సివిల్ సర్వీస్

టీఎస్‌పీఎస్సీ సభ్యుడు వివేక్

20

సాగర్‌లో సీపీఎం ధర్నా

నీటి కోసం ఆందోళన
ఎర్త్‌డ్యాంపైకి చొచ్చుకెళ్లిన నేతలు

సాగర్ పైలాన్ పిల్లర్ వద్ద బైఠాయించిన సీపీఎం నేతలు 20

ఎర్త్‌డ్యాంపైకి వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
నల్లగొండ
మంగళవారం 29 ఆగస్టు 2017

ఆటల్లేక..!



- పూర్తి స్థాయిలో లేని వ్యాయామ ఉపాధ్యాయులు
- సరైన క్రీడామైదానాలు, సామగ్రి కరువు
- నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

7లో

(నల్లగొండ స్పోర్ట్స్)
విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకు ఆటలు ఉపయోగపడుతాయి. అంతేగాక వారి ఎదుగుదలకు కూడా దోహదం చేస్తాయి. ప్రతి పాఠశాలలో వ్యాయామ విద్య తప్పనిసరని పేర్కొంటున్న ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఆటస్థలాలు, సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను సమకూర్చలేదు. ఫలితంగా విద్యార్థులు వ్యాయామ విద్యకు దూరమవడమేగాక, క్రీడా నైపుణ్యమున్నా వారు పైస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్నారు.

గుర్రంపోడులో క్రీడాస్థలం లేక రెండు తరగతి గదుల మధ్య ఆటలాడుతున్న విద్యార్థులు

- పాశ్చాత్య మోజులో మాతృ భాషకు తగ్గుతున్న ఆదరణ
- ఉమ్మడి జిల్లాలో 'పది'లో తెలుగులో తప్పిన విద్యార్థులు 616 మంది
- ఆంగ్ల మాధ్యమం వైపే మొగ్గుచూపుతున్న తల్లిదండ్రులు
- నేడు మాతృభాషా దినోత్సవం

ఆపదలో అమ్మ భాష

జాతి, భాష పరస్పర ఆధారితలు. భాషకు అమ్మకు తేడా లేదు. అమ్మ జన్మనిస్తే.. భాష ఆ జన్మకు మాట, పలుకులు నేర్పి హోదా, హుందాతనాన్ని ఇస్తుంది. అదే మాతృభాష, అమ్మ భాష. మన అమ్మ భాష తెలుగు. పాశ్చాత్య మోజు, ఆంగ్లమాధ్యమంపై తల్లిదండ్రుల ఆసక్తి కారణంగా తెలుగు భాష ఆపదలో పడింది. కెరీరిజం పెరిగాక తెలుగులోని మాధుర్యం, పాండిత్యం మరుగున పడుతూ వస్తోంది. అప్పుడప్పుడు భాషా పరిరక్షణకు అడుగులు పడుతున్నా అధికారుల చిత్తశుద్ధి లేక అవి ముందుకు సాగడం లేదు. నేడు మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు పరిరక్షణకు మనమంతా ప్రతిన బూనుదాం... స్ప్రెడ్‌లో...

నకిలీ డాక్యుమెంట్లు..

దొంగ రిజిస్ట్రేషన్లు

- ఆ మూడు శాఖల్లో ఇంటి దొంగలు
- వ్యవసాయ భూముల సర్వే నెంబర్లతో అక్రమ ప్లాట్లకు చట్టబద్ధత
- శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై భూ దందాలు 2
- విలువైన ప్రభుత్వ భూములు పరులపాలు

రైతు గుండె పగిలింది

పంట నష్టాన్ని చూసి కంటతడిపెడుతున్న నర్సింహా

నర్సింహ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

ఈయన పేరు ఆవుల నర్సింహ. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామం. ఆదివారం పిలాయిపల్లి కాల్వకు గండిపడటంతో 8 ఎకరాల పత్తి చేను నీటమునగడమేగాక ఇసుక మేట వేసింది. వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి కాపాడుకున్న పంటకు కళ్లెదుటే జరిగిన నష్టాన్ని చూసి ఇలా కంట తడిపెట్టుకున్నాడు. ఆశ పెట్టుకున్న పంట నిండా ముంచిందంటూ తీవ్ర మనోవేదనకు గురై సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇద్దరు రైతుల బలవన్మరణం 3

ఎనిమిది మంది 2

తహసీల్దార్ల బదిలీ

సమ్మెలోకి 6

'పుర' కార్మికులు

నిలిచిపోనున్న పారిశుధ్య సేవలు

సాంకేతికమక

సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు

అలంకారప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు 8

ఉదయం సస్పెన్షన్..

సాయంత్రానికి రద్దు

యాదాద్రిలో ఆరుగురు ఆలయ ఉద్యోగులపై వేటు మెయిన్‌లో..

ప్రతిభనే

నమ్ముకోవాలి

- వదంతులకు ఆస్కారం లేదు
- త్వరలో రాష్ట్ర సివిల్ సర్వీస్
- టీఎస్‌పీఎస్సీ సభ్యుడు వివేక్ 20

నకిలీ డాక్యుమెంట్లు..

● దొంగ రిజిస్ట్రేషన్లు
● ఆ మూడు శాఖల్లో కొందరు ఇంటి దొంగలు
● వ్యవసాయ భూముల సర్వే నెంబర్లతో ప్లాట్లకు అక్రమ చట్టబద్ధత
● 199, 212 సర్వే నెంబర్లతోపాటు పలు నెంబర్లతో మాయజాలం
● శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై భూ దందాలు
● రూ.కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

డిండిలోని నీటి పారుదల శాఖకు చెందిన వందలాది ఎకరాలు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ పట్టించుకున్న వారే కరువయ్యారు. ప్రధానంగా ఐబీ, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల్లోని కొందరు ఇంటి దొంగల చేతివాటం వల్ల కోట్లాది రూపాయలు విలువ చేసే భూముల్లో అక్రమార్కులు చేరారు. ఈ భూములను కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ పొందిన వారిలో రాజకీయ నాయకులతోపాటు పలువురు రియల్ వ్యాపారులు, కొందరు అధికారులు, ఉద్యోగులు అదనపు సంపాదనను అడ్డదారిలో పోగు చేసుకొని ముడుపులిచ్చి విలువైన భూములను కొల్లగొట్టిన వారు కూడా ఉన్నారు. తమకు సంబంధించిన వ్యక్తులకు ఈ భూములను కట్టబెట్టారు. వార్డుల వారీగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి వ్యవసాయ భూముల సర్వే నెంబర్లను ఈ ప్లాట్లకు దక్కించుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది. దీని వెనుక పెద్దల తలలు ఉండటం వల్లే భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం.

ఈ భూములు అక్రమార్కుల పరం అవుతున్నట్లు తెలిసినప్పటికీని ఉన్నతాధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెంటు భూమి పోకుండా కాపాడుతామంటూ పదే పదే ప్రకటనలు చేస్తునప్పటికీని డిండి మండలంలో మాత్రం అధికారులు ఏమాత్రం భయపడటం లేదు.

765 జాతీయ రహదారి వెంట కోట్లాది విలువైన..

శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి 765 వెంట కోట్లాది రూపాయల విలువైన నీటి పారుదల శాఖ భూములు ఉన్నాయి. ఈ రహదారి ఆనుకొని విలువైన భూములు ప్రభుత్వానికి చెందినవి అయినప్పటికీని వాటిని కాపాడాలన్న ఆలోచన అధికారులకు కలగడం లేదు. ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ శాఖలో ఐబీ భూములు అని రికార్డులో ఉండటంతో వాటిని రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదు. అవే భూములను ఇతర వ్యవసాయ భూముల సర్వే నెంబర్లలో చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. హద్దులు ఒక దగ్గర, ప్లాట్లు ఒక దగ్గర, వ్యవసాయ భూములు మరొక దగ్గర ఉన్నప్పటికీని 199, 212తోపాటు ఇతర సర్వే నెంబర్లను ఉపయోగించుకుంటున్నట్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. దీనికి దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులతోపాటు పలువురు డాక్యుమెంట్ రైటర్లు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. డిండిలో హైవే వెంట ఉన్న భూములు విలువైనవి కావడంతో ముడుపులిస్తూ దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేయించటం గమనార్హం. డిండిలో కొందరు చోటామోటా ప్రజాప్రతినిధులకు సైతం పెద్దఎత్తున ముడుపులు ముడుతుండటం వల్లనే పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. సర్కార్ భూములను రిజిస్ట్రేషన్ సాధ్యం కాకునప్పటికీని అవే సర్కార్ భూములను ఇతర సర్వే నెంబర్లలో చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నప్పటికీని ఐబీ అధికారులతోపాటు రెవెన్యూ యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి ఐబీ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయంపై బయటికి పొక్కడంతోపాటు ఫిర్యాదు రావడంతో ఆయనపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. అయితే తాను చట్టబద్ధంగా ప్రైవేటు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని పత్రాలు చూపించినట్లు సమాచారం. అయితే అధికారుల్లో విచారణ మాత్రం అవి నకిలీ ధ్రువీకరణ పత్రాలని తేల్చారు. అంటే ఐబీ భూములను అతను తప్పుడు ధృవీకరణ పత్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనేది స్పష్టమవుతోంది.

గతంలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ

కొందరు అక్రమంగా కబ్జా చేసిన విషయంపై గతంలో ఫిర్యాదులు రాగా విచారణ చేయడం జరిగింది. అయితే విచారణ సందర్భంగా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. సంబంధిత వ్యక్తి తాను చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ధృవీకరణ పత్రాలు ఇచ్చారు. అయితే ఏవి అసలు, ఏవి నకిలీ అనేవి తేల్చే పనిలో అధికారులు ఉన్నారు. అదేవిధంగా స్థానిక తహసీల్దార్‌కు కూడా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో లేఖ రాయడం జరిగింది. ఇక ముందు కూడా ఫిర్యాదులు వస్తే విచారణను చేసి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

-గోపాల్‌రెడ్డి, ఐబీ ఈఈ

రిజిస్ట్రేషన్ శాఖలో లోపభూయిష్టమైన...

దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లోపభూయిష్టంగా పనులు నిర్వహిస్తుండటం వల్లనే డిండిలో అక్రమార్కుల పంట పడుతోంది. 199 సర్వే నెంబర్‌లో కేవలం 11 గుంటల భూమి ఉన్నప్పుడు ఈ ప్లాట్లు ఆ సర్వే నెంబర్‌లో ఉండవనేది స్పష్టమవుతోంది. ప్రతి ఒక్కరూ ఆ సర్వే నెంబర్‌ను ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీని సంబంధిత రిజిస్ట్రేషన్ శాఖలో నిఘా పెట్టి డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాల్సి ఉనప్పటికీని ఆ వైపుగా చర్యలు తీసుకోలేదు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు, దళారులు అక్రమార్కులతో చేతులు కలిపి ఈ తతంగానికి పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే డిండిలోని ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయనేది స్పష్టమవుతోంది.

11 గుంటల భూమి సర్వే నెంబర్‌తో మోసం...

డిండి మండలంలో 199 సర్వే నెంబర్‌లో కేవలం 11 గుంటల వ్యవసాయ భూమి ఉంది. అయితే ప్రస్తుతం ఆ కుటుంబం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. అయితే 11 గుంటల భూమికి చెందిన 199 సర్వే నెంబర్‌ను ఇళ్ల స్థలాలకు ఉపయోగించుకోవడం, అది కూడా ఐబీకి చెందిన భూమికే వాడుకోవడం జరుగుతుంది. ప్రధానంగా కొన్ని ఇంటి నెంబర్లను అక్రమార్కులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఉదాహరణకు కొన్ని ఇంటి నెంబర్లను పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగించే విధంగా ఉన్నాయి. 4-51, 4-51/1, 4-51/2, 4-51/3, 4-51/4, 4-51/5, 4-51/ఎ, 4-51/6, 4-51-ఏ/1, 4-51-8, 4-51/బి, 4-51/సి, 4-51/డి చొప్పున కొత్తనెంబర్లను తయారు చేసి ఇళ్లు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. 199, 212 సర్వే నెంబర్లు వ్యవసాయ భూములు అయినప్పటికీని ఈ సర్వే నెంబర్లు ఖాళీ స్థలాలు ముఖ్యంగా ఇళ్ల స్థలాలు అని చూపించి దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేసుకోవడం గమనార్హం.

పింఛన్ హక్కును కాలరాస్తున్న ప్రభుత్వం

● తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి

నల్లగొండ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్ హక్కులను కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30నుంచి చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక టీఎన్‌జీవోస్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు కోసం తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీన అన్ని జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల పరిధిలో నిరసన ర్యాలీలను చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ కోచైర్మన్లు గోనే మోహన్‌రావు, ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, టీఎన్జీవోస్ కోశాధికారి ఎన్.శ్రవణ్‌కుమార్, కమలాద్రి పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీలు

నల్లగొండ టౌన్: జిల్లాలో వేర్వేరు మండలాల్లో పనిచేస్తున్న 8మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఉత్తర్వులు జారీ చేశారు.

క్ర. సం.	పేరు	ప్రస్తుతం పని చేస్తున్న స్థానం	బదిలీ అయిన స్థానం
1	టి.జంగయ్య	కలెక్టరేట్ ప్రోటోకాల్	అడవిదేవులపల్లి
2	కె.సి.ప్రమీల	ఏడీ పల్లి	అనుముల
3	ఎ.పుష్పలత	స్పెషల్ తహసీల్దార్	తిరుమలగిరి(సాగర్)
4	ఎ.వెంకటేశ్వర్లు	తిరుమలగిరి(సాగర్)	స్పెషల్ తహసీల్దార్(కలెక్టరేట్)
5	గణేష్	కేతేపల్లి	త్రిపురారం
6	బి.కవిత	కేతేపల్లి(డీటీ)	కేతేపల్లి(ఎఫ్ఏసీ)
6	సీఎల్‌బీ శాస్త్రి	మాడ్గులపల్లి	డీఏఓ-ఆర్డీఓ నల్లగొండ
7	పాండు	డీఏఓ-ఆర్డీఓ నల్లగొండ	కలెక్టరేట్-ప్రోటోకాల్

అధికారులను అడ్డుకున్న నామానాయక్‌తండా వాసులు

అధికారుల ఎదుట గ్రామస్తుల ఆందోళన

● హైపవర్ లైను తొలగించాలంటూ ఆందోళన
● రెండు గంటల పాటు హైడ్రామా

నాంపల్లి: జనావాసాలకు అతి సమీపంగా నిర్మిస్తున్న సోలార్ హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించాలంటూ పస్నూరు పంచాయతీ పరిధిలోని నామనాయక్‌తండా వాసులు ఆదివారం తమ గ్రామానికి వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. పస్నూరు గ్రామ శివారులో సూరజ్ కిరణ్ రెనెవబుల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో స్టెర్లింగ్ ఎండ్ విల్సన్ కంపనీ ఆధ్వర్యంలో 25 మెగావాట్ల సామర్థ్యంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ సోలార్ ద్వారా ఉత్పత్తి కానున్న విద్యుత్తును కొండమల్లేపల్లి మండలం శేరిపల్లి 220 కేవీఏ సబ్‌స్టేషన్‌కు సరఫరా చేయనున్నారు. ఇందు కోసం 220 కేవీఏ సామర్థం కలిగిన హైపవర్ విద్యుత్ టవర్లను నిర్మిస్తున్నారు. కాగా నామనాయక్‌తండాకు అతి సమీపంగా ఈ టవర్ల నిర్మాణం చేపట్టడంతో హైపవర్ విద్యుత్ టవర్ల వల్ల వెలువడే రేడియేషన్‌తో గ్రామ ప్రజలు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఇటీవల సోలార్ పవర్‌ప్లాంట్ ఎదుట ధర్నా చేపట్టారు. వాటిని తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, ట్రాన్స్‌కో డీఈ భగత్, తహసీల్దార్ ఇ.హుస్సేన్, ఎంపీడీవో టి.హన్మంతుప్రసాద్, సర్పంచ్ పోగుల వెంకట్‌రెడ్డి, సోలార్ ప్లాంట్ ప్రతినిధులతో కలిసి గ్రామానికి వెళ్లి విద్యుత్ లైను పరిశీలించారు. అనంతరం వెనుతిరిగిన అధికారులను గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా బైటాయించి అడ్డుకున్నారు. తమ సమస్య పరిష్కరించిన తరువాతనే గ్రామం నుంచి వెళ్లాలని భీష్మించారు. హైపవర్ విద్యుత్ టవర్లు తొలగిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్సై యాలాద్రి సంఘటనా స్థలానికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

సుమారు రెండు గంటల పాటు రోడ్డుకు అడ్డంగా బైటాయించి అధికారులను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. విషయాన్ని కలెక్టర్‌కు నివేదించి, గ్రామస్తులను కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జనావాసాల సమీపంలో ఏర్పాటు చేసిన హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించే వరకు ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు అధికారులకు తెలిపారు.

నకిలీ డాక్యుమెంట్లు..

● దొంగ రిజిస్ట్రేషన్లు
● ఆ మూడు శాఖల్లో కొందరు ఇంటి దొంగలు
● వ్యవసాయ భూముల సర్వే నెంబర్లతో ప్లాట్లకు అక్రమ చట్టబద్ధత
● 199, 212 సర్వే నెంబర్లతోపాటు పలు నెంబర్లతో మాయజాలం
● శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై భూ దందాలు
● రూ.కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

డిండిలోని నీటి పారుదల శాఖకు చెందిన వందలాది ఎకరాలు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ పట్టించుకున్న వారే కరువయ్యారు. ప్రధానంగా ఐబీ, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల్లోని కొందరు ఇంటి దొంగల చేతివాటం వల్ల కోట్లాది రూపాయలు విలువ చేసే భూముల్లో అక్రమార్కులు చేరారు. ఈ భూములను కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ పొందిన వారిలో రాజకీయ నాయకులతోపాటు పలువురు రియల్ వ్యాపారులు, కొందరు అధికారులు, ఉద్యోగులు అదనపు సంపాదనను అడ్డదారిలో పోగు చేసుకొని ముడుపులిచ్చి విలువైన భూములను కొల్లగొట్టిన వారు కూడా ఉన్నారు. తమకు సంబంధించిన వ్యక్తులకు ఈ భూములను కట్టబెట్టారు. వార్డుల వారీగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి వ్యవసాయ భూముల సర్వే నెంబర్లను ఈ ప్లాట్లకు దక్కించుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది. దీని వెనుక పెద్దల తలలు ఉండటం వల్లే భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం.

ఈ భూములు అక్రమార్కుల పరం అవుతున్నట్లు తెలిసినప్పటికీని ఉన్నతాధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెంటు భూమి పోకుండా కాపాడుతామంటూ పదే పదే ప్రకటనలు చేస్తునప్పటికీని డిండి మండలంలో మాత్రం అధికారులు ఏమాత్రం భయపటడం లేదు.

765 జాతీయ రహదారి వెంట కోట్లాది విలువైన..

శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి 765 వెంట కోట్లాది రూపాయల విలువైన నీటి పారుదల శాఖ భూములు ఉన్నాయి. ఈ రహదారి ఆనుకొని విలువైన భూములు ప్రభుత్వానికి చెందినవి అయినప్పటికీని వాటిని కాపాడాలన్న ఆలోచన అధికారులకు కలగడం లేదు. ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ శాఖలో ఐబీ భూములు అని రికార్డులో ఉండటంతో వాటిని రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదు. అవే భూములను ఇతర వ్యవసాయ భూముల సర్వే నెంబర్లలో చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. హద్దులు ఒక దగ్గర, ప్లాట్లు ఒక దగ్గర, వ్యవసాయ భూములు మరొక దగ్గర ఉన్నప్పటికీని 199, 212తోపాటు ఇతర సర్వే నెంబర్లను ఉపయోగించుకుంటున్నట్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. దీనికి దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులతోపాటు పలువురు డాక్యుమెంట్ రైటర్లు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. డిండిలో హైవే వెంట ఉన్న భూములు విలువైనవి కావడంతో ముడుపులిస్తూ దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేయించటం గమనార్హం. డిండిలో కొందరు చోటామోటా ప్రజాప్రతినిధులకు సైతం పెద్దఎత్తున ముడుపులు ముడుతుండటం వల్లనే పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. సర్కార్ భూములను రిజిస్ట్రేషన్ సాధ్యం కాకునప్పటికీని అవే సర్కార్ భూములను ఇతర సర్వే నెంబర్లలో చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నప్పటికీని ఐబీ అధికారులతోపాటు రెవెన్యూ యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి ఐబీ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయంపై బయటికి పొక్కడంతోపాటు ఫిర్యాదు రావడంతో ఆయనపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. అయితే తాను చట్టబద్ధంగా ప్రైవేటు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని పత్రాలు చూపించినట్లు సమాచారం. అయితే అధికారుల్లో విచారణ మాత్రం అవి నకిలీ ధ్రువీకరణ పత్రాలని తేల్చారు. అంటే ఐబీ భూములను అతను తప్పుడు ధృవీకరణ పత్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనేది స్పష్టమవుతోంది.

గతంలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ

కొందరు అక్రమంగా కబ్జా చేసిన విషయంపై గతంలో ఫిర్యాదులు రాగా విచారణ చేయడం జరిగింది. అయితే విచారణ సందర్భంగా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. సంబంధిత వ్యక్తి తాను చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ధృవీకరణ పత్రాలు ఇచ్చారు. అయితే ఏవి అసలు, ఏవి నకిలీ అనేవి తేల్చే పనిలో అధికారులు ఉన్నారు. అదేవిధంగా స్థానిక తహసీల్దార్‌కు కూడా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో లేఖ రాయడం జరిగింది. ఇక ముందు కూడా ఫిర్యాదులు వస్తే విచారణను చేసి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

-గోపాల్‌రెడ్డి, ఐబీ ఈఈ

రిజిస్ట్రేషన్ శాఖలో లోపభూయిష్టమైన...

దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లోపభూయిష్టంగా పనులు నిర్వహిస్తుండటం వల్లనే డిండిలో అక్రమార్కుల పంట పడుతోంది. 199 సర్వే నెంబర్‌లో కేవలం 11 గుంటల భూమి ఉన్నప్పుడు ఈ ప్లాట్లు ఆ సర్వే నెంబర్‌లో ఉండవనేది స్పష్టమవుతోంది. ప్రతి ఒక్కరూ ఆ సర్వే నెంబర్‌ను ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీని సంబంధిత రిజిస్ట్రేషన్ శాఖలో నిఘా పెట్టి డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాల్సి ఉనప్పటికీని ఆ వైపుగా చర్యలు తీసుకోలేదు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు, దళారులు అక్రమార్కులతో చేతులు కలిపి ఈ తతంగానికి పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే డిండిలోని ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయనేది స్పష్టమవుతోంది.

11 గుంటల భూమి సర్వే నెంబర్‌తో మోసం...

డిండి మండలంలో 199 సర్వే నెంబర్‌లో కేవలం 11 గుంటల వ్యవసాయ భూమి ఉంది. అయితే ప్రస్తుతం ఆ కుటుంబం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. అయితే 11 గుంటల భూమికి చెందిన 199 సర్వే నెంబర్‌ను ఇళ్ల స్థలాలకు ఉపయోగించుకోవడం, అది కూడా ఐబీకి చెందిన భూమికే వాడుకోవడం జరుగుతుంది. ప్రధానంగా కొన్ని ఇంటి నెంబర్లను అక్రమార్కులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఉదాహరణకు కొన్ని ఇంటి నెంబర్లను పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగించే విధంగా ఉన్నాయి. 4-51, 4-51/1, 4-51/2, 4-51/3, 4-51/4, 4-51/5, 4-51/ఎ, 4-51/6, 4-51-ఏ/1, 4-51-8, 4-51/బి, 4-51/సి, 4-51/డి చొప్పున కొత్తనెంబర్లను తయారు చేసి ఇళ్లు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. 199, 212 సర్వే నెంబర్లు వ్యవసా య భూములు అయినప్పటికీని ఈ సర్వే నెంబర్లు ఖాళీ స్థలాలు ముఖ్యంగా ఇళ్ల స్థలాలు అని చూపించి దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేసుకోవడం గమనార్హం.

పింఛన్ హక్కును కాలరాస్తున్న ప్రభుత్వం

● తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి

నల్లగొండ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్ హక్కులను కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30నుంచి చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక టీఎన్‌జీవోస్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు కోసం తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీన అన్ని జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల పరిధిలో నిరసన ర్యాలీలను చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ కోచైర్మన్లు గోనే మోహన్‌రావు, ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, టీఎన్జీవోస్ కోశాధికారి ఎన్.శ్రవణ్‌కుమార్, కమలాద్రి పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీలు

నల్లగొండ టౌన్: జిల్లాలో వేర్వేరు మండలాల్లో పనిచేస్తున్న 8మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఉత్తర్వులు జారీ చేశారు.

క్ర. సం.	పేరు	ప్రస్తుతం పని చేస్తున్న స్థానం	బదిలీ అయిన స్థానం
1	టి.జంగయ్య	కలెక్టరేట్ ప్రోటోకాల్	అడవిదేవులపల్లి
2	కె.సి.ప్రమీల	ఏడీ పల్లి	అనుముల
3	ఎ.పుష్పలత	స్పెషల్ తహసీల్దార్	తిరుమలగిరి(సాగర్)
4	ఎ.వెంకటేశ్వర్లు	తిరుమలగిరి(సాగర్)	స్పెషల్ తహసీల్దార్(కలెక్టరేట్)
5	గణేష్	కేతేపల్లి	త్రిపురారం
6	బి.కవిత	కేతేపల్లి(డీటీ)	కేతేపల్లి(ఎఫ్ఏసీ)
6	సీఎల్‌బీ శాస్త్రి	మాడ్గులపల్లి	డీఏఓ-ఆర్డీఓ నల్లగొండ
7	పాండు	డీఏఓ-ఆర్డీఓ నల్లగొండ	కలెక్టరేట్-ప్రోటోకాల్

అధికారులను అడ్డుకున్న నామానాయక్‌తండా వాసులు

అధికారుల ఎదుట గ్రామస్తుల ఆందోళన

● హైపవర్ లైను తొలగించాలంటూ ఆందోళన
● రెండు గంటల పాటు హైడ్రామా

నాంపల్లి: జనావాసాలకు అతి సమీపంగా నిర్మిస్తున్న సోలార్ హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించాలంటూ పస్నూరు పంచాయతీ పరిధిలోని నామనాయక్‌తండా వాసులు ఆదివారం తమ గ్రామానికి వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. పస్నూరు గ్రామ శివారులో సూరజ్ కిరణ్ రెనెవబుల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో స్టెర్లింగ్ ఎండ్ విల్సన్ కంపనీ ఆధ్వర్యంలో 25 మెగావాట్ల సామర్థ్యంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ సోలార్ ద్వారా ఉత్పత్తి కానున్న విద్యుత్తును కొండమల్లేపల్లి మండలం శేరిపల్లి 220 కేవీఏ సబ్‌స్టేషన్‌కు సరఫరా చేయనున్నారు. ఇందు కోసం 220 కేవీఏ సామర్థం కలిగిన హైపవర్ విద్యుత్ టవర్లను నిర్మిస్తున్నారు. కాగా నామనాయక్‌తండాకు అతి సమీపంగా ఈ టవర్ల నిర్మాణం చేపట్టడంతో హైపవర్ విద్యుత్ టవర్ల వల్ల వెలువడే రేడియేషన్‌తో గ్రామ ప్రజలు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఇటీవల సోలార్ పవర్‌ప్లాంట్ ఎదుట ధర్నా చేపట్టారు. వాటిని తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, ట్రాన్స్‌కో డీఈ భగత్, తహసీల్ధార్ ఇ.హుస్సేన్, ఎంపీడీవో టి.హన్మంతుప్రసాద్, సర్పంచ్ పోగుల వెంకట్‌రెడ్డి, సోలార్ ప్లాంట్ ప్రతినిధులతో కలిసి గ్రామానికి వెళ్లి విద్యుత్ లైను పరిశీలించారు. అనంతరం వెనుతిరిగిన అధికారులను గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా బైటాయించి అడ్డుకున్నారు. తమ సమస్య పరిష్కరించిన తరువాతనే గ్రామం నుంచి వెళ్లాలని భీష్మించారు. హైపవర్ విద్యుత్ టవర్లు తొలగిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్సై యాలాద్రి సంఘటనా స్థలానికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

సుమారు రెండు గంటల పాటు రోడ్డుకు అడ్డంగా బైటాయించి అధికారులను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. విషయాన్ని కలెక్టర్‌కు నివేదించి, గ్రామస్తులను కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జనావాసాల సమీపంలో ఏర్పాటు చేసిన హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించే వరకు ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు అధికారులకు తెలిపారు.

సోమవారిగూడెం హెచ్ఎం సస్పెన్షన్

● నకిలీ సర్టిఫికెట్ల కేసులో అరెస్టు
● గతంలోనూ విధుల నుంచి తొలగించిన వైనం

నిడమనూరు: నకిలీ సర్టిఫికెట్ల కేసులో ఓ ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్ అయ్యాడు. నిడమనూరు మండల పరిధిలోని ముప్పారం శివారు సోమవారి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్తూరి నందికేశ్వర్‌కు నకిలీ సర్టిఫికెట్ల ముఠాతో సంబంధాలున్నట్లు తేలడంతో సస్పెండ్ చేసినట్లు నల్లగొండ డీఈవో చంద్రమోహన్ సోమవారం తెలిపారు. కేసు వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 14న హైదరాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ల దందా చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో సోమవారిగూడెం హెచ్ఎం నందికేశ్వర్ కూడా ఉన్నారు. నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న ముఠాలో నందికేశ్వర్ ఉన్నట్లు పత్రికల్లో వార్తలు ప్రముఖంగా రావడంతో సదరు హెడ్‌మాస్టర్‌పై నిడమనూరు ఎంఈవో బాలునాయక్ నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. విచారణ చేసిన ఉన్నతాధికారులు నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాలో నందికేశ్వర్ పాత్ర ఉన్నట్లు తేలడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2011లో ముప్పారం ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఈ తరహా కేసులోనే ఆయన సస్పెండ్ అయ్యారు. రెండేళ్ల అనంతరం తిరిగి మునుగోడు మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. 2014లో బదిలీపై సోమారిగూడెం వచ్చారు. తాజాగా ఈ నెల 14న నకిలీ సర్టిఫికెట్ల ముఠా సభ్యుడిగా పోలీసులకు పట్టుబడ్డాడు.

విద్యుత్ చౌర్యం కేసులో నలుగురు అరెస్టు

నల్లగొండ క్రైం : విద్యుత్ చౌర్యం కేసులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పెరిక నాగభూషణం తెలిపిన వివరాల ప్రకారం. ఉమ్మడి జిల్లాలో పదే పదే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నలుగురిని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐలు బి. తిరుపతి, గంగుల నర్సింహా, చెరుకు నాగరాజు తెలిపారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వి. సింగారం గ్రామానికి చెందిన ఆకారపు రాములు, బృందావనపురం గ్రామానికి చెందిన పుట్ట వెంకన్న, నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కేసీ తండాకు చెందిన రమావత్ సర్ధార్, మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎరుగు సైదులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండటంతో అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. మొట్ట మొదటిసారిగా 2017లో ఇప్పటి వరకూ 8835 కేసులు నమోదు కాగా రూ.7,21,9500 అపరాధ రుసుమును విధించామన్నారు. రెండోసారి విద్యుత్ చౌర్యం కేసుకు సంబంధించి 2017లో ఇప్పటి వరకూ 22 మందిని అరెస్టు చేసి రూ.12,700 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మురళీధర్‌రావు ఆదేశాల మేరకు విద్యుత్ చౌర్యానికి పాల్పడే ప్రాంతాలను గుర్తించి విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారిపై దాడులను ముమ్మరం చేయనున్నట్లు పేర్కొన్నారు.

కలిసిరాని కాలం..కాటేస్తున్న అప్పులు

● పంట మునగడంతో పగిలిన రైతు గుండె ● ఆర్థిక ఇబ్బందులతో మహిళ రైతు, యువరైతు ఆత్మహత్య

కళ్ల ముందే పంట నాశనమవుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి ఆ రైతుది చెరువుకు పడిన గండి ఆ రైతు గుండెకు గండమయింది.. కాలం కాటేయటం పంట దిగుబడి రాకపోవటంతో అప్పు ఓ యువ రైతు ప్రాణానికి ముప్పైంది.. ఓ వైపు కుమార్తె వివాహనికి చేసిన అప్పు.. మరోవైపు పంట కోసం చేసిన అప్పు.. రెండింటి నడుమ నలిగి మరణమే శరణమనుకున్న ఓ మహిళా రైతు..

చిట్యాల: చేతికందొచ్చిన పంట కళ్ల ముందే నీటి పాలవుతుంటే తట్టుకోలేక ఓ రైతు గుండె ఆగిన సంఘటన చిట్యాల మండలం సుంకెనపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ఆవుల నర్సింహ(56) తనకున్న 8 ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. చేను కూడ బాగానే ఎదిగింది. ఈ సారి దిగుబడి బాగానే వస్తుందని ఆశించాడు. ఆదివారం పిలాయిపల్లి కాలువకు గండిపడడంతో పక్కనే ఉన్న తన పత్తి చేను పూర్తిగా మునిగిపోయింది. అది చూసిన రైతుకు గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగానే మృతి చెందాడు.

ఆత్మహత్య చేసుకున్న యాదమ్మ (ఫైల్‌ఫొటో)

చింతపల్లి : ఆర్థిక ఇబ్బందులతో మహిళ రైతు ఆత్మహత్య చేసుకుంది. చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన నాగిళ్ల యాదమ్మ(43) తనకున్న నాలుగు ఎకరాల్లో పత్తిసాగుచేసింది. ఓ వైపు పంట దిగుబడిరాకపోవటం, మరో వైపు తన కుమార్తె వివాహం కోసం చేసిన అప్పులు పెరిగిపోవటంతో తీవ్రమనస్థాపం చెందిన ఆమె ఈ నెల 20న ఇంట్లో ఉన్న పురుగులమందు తాగింది. ఆపస్మారక స్థితిలో ఉన్న యాదమ్మ ఉస్మానియాలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగభూషన్‌రావు తెలిపారు.

నాంపల్లి : అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఓ యువరైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మహమ్మదపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాషిక యాదయ్య(35) తనకున్న మూడు ఎకరాల పొలంతోపాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తిపంట సాగుచేశాడు. సాగు కోసం రూ. 4లక్షల వరకు అప్పులు చేశాడు. గత మూడేళ్లుగా కాలం కలిసిరాక సరైన దిగుబడులురాలేదు. ఈ ఏడాది కూడ ఆశించిన దిగుబడిరాకపోవడంతో అప్పులుతీరే మార్గం కనిపించక ఆదివారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాలాద్రి తెలిపారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నిలిచిన అంత్యక్రియలు

చిట్యాల: పంట మునిగిందన్న ఆవేదనతో మృతి చెందిన ఆవుల నర్సింహ అంత్యక్రియలు సోమవారం జరగాల్సి ఉండగా కాంట్రాక్టు నష్ట పరిహారం చెల్లించాలని బంధువులు, గ్రామస్థులు, టీడీపీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ మంగళ వారినికి వాయిదా వేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే కాలువకు గండిపడిందని గ్రామస్థులు ఆరోపించారు.

ఖానాపూర్‌లో ఆరోగ్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డిండి: మండలంలోని ఖనాపూర్ గ్రామంలో సోమవారం డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్రజ్యోతి మినీలో మంచంపట్టిన ఖనాపూర్ అనే వార్త కథనానికి స్పందించిన వైద్య సిబ్బంది గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించి విష జ్వరాలు, చికెన్‌గున్యాతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమునాలు సేకరించి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపించినట్లు డాక్టర్ రఘురాంనాయక్ తెలిపారు. వ్యాధి తీవ్రత ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వ్యాధి అదుపులోకి వచ్చేవరకు గ్రామంలో వైద్య శిభిరం నిర్వహిస్తామన్నారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ జంగయ్య, వైద్యాధికారులు ఖలీల్, ఏఎన్ఎంలు సలోని, చాయలక్ష్మీ, సౌజన్య, అన్నమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వివాహితపై కత్తితో దాడి

తిరుమలగిరి(సాగర్): వివాహితపై ఓ యువకుడు కత్తితో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన పగిడిమర్రి జ్యోతి అనే వివాహిత పొలానికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన దొరేపల్లి చంటి అనే యువకుడు ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో కత్తితో దాడి చేశాడు. దీంతో జ్యోతికి తీవ్రగాయాలయ్యాయి. రైతులు గమనించి సమాచారాన్ని బాధితురాలు కుటుంబీకులకు చేరవేయడంతో ఆమెను సాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ కేంద్రాస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. యువతిపై దాడి చేసిన నిందితుడు పరారీలో ఉన్నట్లు ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

ఆటో, కారు ఢీ

సంఘటన స్థలంలో ఒకరు మృతి, చికిత్స పొందుతూ మరొకరు మృతి

చందంపేట: మండలంలోని ముడుదండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పోల్యానాయక్ తండాకు చెందిన ఇద్దరు గిరిజనులు పనుల కోసం వెళ్లి తిరిగి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం పీఏపల్లి మండలం చిలకమర్రి గ్రామంలో వరినాట్లకు వెళ్ళిన గిరిజనులు ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. గుంటిపల్లి మీదుగా తండాకు చేరుకునే క్రమంలో గుంటిపల్లి స్టేజీ సమీపంలో డిండి నుంచి దేవరకొండకు వస్తున్న కారు ఆటోను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇస్లావత్ బుజ్జి (54) అక్కడి అక్కడే మృతి చెందగా, ఆటోలో ఉన్న మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌కు తరలించిన ఇస్లావత్ హిక్యా (42) చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. మరో మహిళ ఇస్లావత్ బాణి హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దేవరకొండలో మరో ఏడుగురు చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్ళారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వివరాలను సేకరిస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

చట్నీస్ నిర్వాహకులపై కేసు నమోదు

నల్లగొండ క్రైం : జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలోని చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులపై నల్లగొండ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. టూ టౌన్ ఎస్ఐ వీడీఆర్ఎల్ ప్రసాద్ తెలిపిన ప్రకారం..చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఆదివారం రాత్రి సమయం ముగిసినా మద్యం విక్రయిస్తుండటంతోపాటు బయటికి మద్యాన్ని విక్రయించడంతో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బెల్టుషాపుల నిర్వాహకుల బైండోవర్

నల్లగొండ క్రైం : అనుమతి లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తున్న 62 మందిని సోమవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ ఎస్ఐ చింతా మోతిరాం తెలిపారు. టు టౌన్ పరిధిలో సమాయానికి మించి మద్యం షాపులను నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

కనగల్: మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్‌షాపులను నిర్వహించే 50 మందిని కనగల్ ఎస్ఐ నర్సింహులు సోమవారం తహసీల్దార్ కృష్ణయ్య ఎదుట బైండో వర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధ నలకు విరుద్ధంగా గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ANDRAJYOTHI
ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

For Ads Contact :
9985410677, 9985413365, 9985413656, 9985401283, 9700240082, 9985400512

టైటిల్‌డీడ్ పోయినది

★ శవ్య వెంకటేశం తండ్రి యల్లయ్య కొండభీమనపల్లి గ్రామ పంచాయతీలోని కాసారం, మం॥దేవరకొండ. టైటిల్‌డీడ్ నెం: 344245,పట్టానెం: 281, సర్వేనెం: 24/5అ కి సంబందించిన టైటిల్‌డీడ్ బుక్కు బస్సు ప్రయాణంలో పోయినది.దొరికినవారు సం॥సెల్: 9440867043

WANTED

★ SBI LIFE నల్లగొండలో బీమా మరియు ఆర్థిక ఉత్పత్తుల పంపిణీకి చురుకైన వ్యక్తులు కావలెను. స్వతంత్ర్య పనివేళలు మరియు అత్యధిక ఆదాయం సంప్ర॥ 9490128620 AJY_10154

లెక్చరర్ ట్రైనింగ్

★ **లెక్చరర్స్‌కు శిక్షణ** :- నీట్, జెఇఇ, మెయిన్స్, లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. **బలరాం:9885526890. facultypoint@gmail.com.** AJH-11522

4 Lines CLASSIFIED
NLG-100/-Only
SRPT-75/-Only
YGT-75/-Only
NLG+SRPT+YGT (3Dist) 200/-Only

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

SWAMI RAMANANDA TIRTHA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
RAMANANDA NAGAR, POST SLBC , NALGONDA- 508004
(Approved by AICTE, PCI - New Delhi, Affiliated to JNTU Hyderabad)
Ph.No: 08682- 230273, 9703063888 E-mail ID: srtipnalgonda@gmail.com
Estd: 2007

ADMISSION TO CATEGORY - 'B' SEATS

Applications are invited for admission into Ist Year M.Pharmacy in the following course from the eligible candidates for Category- 'B' seats for the academic year2017-18.

Course	Intake	Category 'B' Seats	Counseling Code
Pharmaceutics	15	4	SRTN1

Application form & Instructions to Students can be downloaded from www.srtips.co.in or obtained from Administrative office. Filled in application form along with copies of relevant certificates may be submitted in the college office between 10.00 AM and 4.00 PM on all working days on or before 31.08.2017.Tution Fee is Rs.1,10,000 /-per annum . Eligibility & Admission procedure is as per the guidelines of Telangana State Council of Higher Education and Govt.of Telangana

Vemireddy Aravinder Reddy
Chairman

సోమవారిగూడెం హెచ్‌ఎం సస్పెన్షన్

● నకిలీ సర్టిఫికెట్ల కేసులో అరెస్టు

● గతంలోనూ విధుల నుంచి తొలగించిన వైనం

నిడమనూరు: నకిలీ సర్టిఫికెట్ల కేసులో ఓ ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్ అయ్యాడు. నిడమనూరు మండల పరిధిలోని ముప్పారం శివారు సోమవారి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్తూరి నందికేశ్వర్‌కు నకిలీ సర్టిఫికెట్ల ముఠాతో సంబంధాలున్నట్లు తేలడంతో సస్పెండ్ చేసినట్లు నల్లగొండ డీఈవో చంద్రమోహన్ సోమవారం తెలిపారు. కేసు వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 14న హైదరాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ల దందా చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో సోమవారిగూడెం హెచ్‌ఎం నందికేశ్వర్ కూడా ఉన్నారు. నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న ముఠాలో నందికేశ్వర్ ఉన్నట్లు పత్రికల్లో వార్తలు ప్రముఖంగా రావడంతో సదరు హెడ్‌మాస్టర్‌పై నిడమనూరు ఎంఈవో బాలునాయక్ నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. విచారణ చేసిన ఉన్నతాధికారులు నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాలో నందికేశ్వర్ పాత్ర ఉన్నట్లు తేలడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2011లో ముప్పారం ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఈ తరహా కేసులోనే ఆయన సస్పెండ్ అయ్యారు. రెండేళ్ల అనంతరం తిరిగి మునుగోడు మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. 2014లో బదిలీపై సోమారిగూడెం వచ్చారు. తాజాగా ఈ నెల 14న నకిలీ సర్టిఫికెట్ల ముఠా సభ్యుడిగా పోలీసులకు పట్టుబడ్డాడు.

విద్యుత్ చౌర్యం కేసులో నలుగురు అరెస్టు

నల్లగొండ క్రైం : విద్యుత్ చౌర్యం కేసులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పెరిక నాగభూషణం తెలిపిన వివరాల ప్రకారం. ఉమ్మడి జిల్లాలో పదే పదే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నలుగురిని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐలు బి. తిరుపతి, గంగుల నర్సింహా, చెరుకు నాగరాజు తెలిపారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వి. సింగారం గ్రామానికి చెందిన ఆకారపు రాములు, బృందావనపురం గ్రామానికి చెందిన పుట్ట వెంకన్న, నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కేసీ తండాకు చెందిన రమావత్ సర్ధార్, మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎరుగు సైదులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండటంతో అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. మొట్ట మొదటిసారిగా 2017లో ఇప్పటి వరకూ 8835 కేసులు నమోదు కాగా రూ.7,21,9500 అపరాధ రుసుమును విధించామన్నారు. రెండోసారి విద్యుత్ చౌర్యం కేసుకు సంబంధించి 2017లో ఇప్పటి వరకూ 22 మందిని అరెస్టు చేసి రూ.12,700 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మురళీధర్‌రావు ఆదేశాల మేరకు విద్యుత్ చౌర్యానికి పాల్పడే ప్రాంతాలను గుర్తించి విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారిపై దాడులను ముమ్మరం చేయనున్నట్లు పేర్కొన్నారు.

కలిసిరాని కాలం..కాటేస్తున్న అప్పులు

● పంట మునగడంతో పగిలిన రైతు గుండె ● ఆర్థిక ఇబ్బందులతో మహిళ రైతు, యువరైతు ఆత్మహత్య

కళ్ల ముందే పంట నాశనమవుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి ఆ రైతుది చెరువుకు పడిన గండి ఆ రైతు గుండెకు గండమయింది.. కాలం కాటేయటం పంట దిగుబడి రాకపోవటంతో అప్పు ఓ యువ రైతు ప్రాణానికి ముప్పైంది.. ఓ వైపు కుమార్తె వివాహానికి చేసిన అప్పు.. మరోవైపు పంట కోసం చేసిన అప్పు.. రెండింటి నడుమ నలిగి మరణమే శరణమనుకున్న ఓ మహిళా రైతు..

ఆత్మహత్య చేసుకున్న యాదమ్మ (ఫైల్‌ఫొటో)

చిట్యాల: చేతికందొచ్చిన పంట కళ్ల ముందే నీటి పాలవుతుంటే తట్టుకోలేక ఓ రైతు గుండె ఆగిన సంఘటన చిట్యాల మండలం సుంకెనపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ఆవుల నర్సింహ(56) తనకున్న 8 ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. చేను కూడ బాగానే ఎదిగింది. ఈ సారి దిగుబడి బాగానే వస్తుందని ఆశించాడు. ఆదివారం పిలాయిపల్లి కాలువకు గండిపడడంతో పక్కనే ఉన్న తన పత్తి చేను పూర్తిగా మునిగిపోయింది. అది చూసిన రైతుకు గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగానే మృతి చెందాడు.

చింతపల్లి : ఆర్థిక ఇబ్బందులతో మహిళ రైతు ఆత్మహత్య చేసుకుంది. చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన నాగిళ్ల యాదమ్మ(43) తనకున్న నాలుగు ఎకరాల్లో పత్తిసాగుచేసింది. ఓ వైపు పంట దిగుబడిరాకపోవటం, మరో వైపు తన కుమార్తె వివాహం కోసం చేసిన అప్పులు పెరిగిపోవటంతో తీవ్రమనస్థాపం చెందిన ఆమె ఈ నెల 20న ఇంట్లో ఉన్న పురుగులమందు తాగింది. ఆపస్మారక స్థితిలో ఉన్న యాదమ్మ ఉస్మానియాలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగభూషన్‌రావు తెలిపారు.

నాంపల్లి : అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఓ యువరైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి నల్లగొండ జిల్లా నాం పల్లి మండలం మహమ్మదపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాషిక యాదయ్య(35) తనకున్న మూడు ఎకరాల పొలంతోపాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీ సుకొని పత్తిపంట సాగుచేశాడు. సాగు కోసం రూ. 4లక్షల వరకు అప్పులు చేశాడు. గత మూడేళ్లుగా కా లం కలిసిరాక సరైన దిగుబడులురాలేదు. ఈ ఏడాది కూడ ఆశించిన దిగుబడిరాకపోవడంతో అప్పులుతీరే మార్గం కనిపించక ఆదివారం రాత్రి పురుగుల మం దుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ యాలాద్రి తెలిపారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నిలిచిన అంత్యక్రియలు

చిట్యాల: పంట మునిగిందన్న ఆవేదనతో మృతి చెందిన ఆవుల నర్సింహ అంత్యక్రియలు సోమవారం జరగాల్సి ఉండగా కాంట్రాక్టు నష్ట పరిహారం చెల్లించాలని బంధువులు, గ్రామస్థులు, టీడీపీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ మంగళ వారినికి వాయిదా వేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే కాలువకు గండిపడిందని గ్రామస్థులు ఆరోపించారు.

ఖానాపూర్‌లో ఆరోగ్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డిండి: మండలంలోని ఖనాపూర్ గ్రామంలో సోమవారం డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్రజ్యోతి మినీలో మంచంపట్టిన ఖనాపూర్ అనే వార్త కథనానికి స్పందించిన వైద్య సిబ్బంది గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించి విష జ్వరాలు, చికెన్‌గున్యాతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమునాలు సేకరించి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపించినట్లు డాక్టర్ రఘురాంనాయక్ తెలిపారు. వ్యాధి తీవ్రత ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వ్యాధి అదుపులోకి వచ్చేవరకు గ్రామంలో వైద్య శిభిరం నిర్వహిస్తామన్నారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ జంగయ్య, వైద్యాధికారులు ఖలీల్, ఏఎన్‌ఎంలు సలోని, చాయలక్ష్మీ, సౌజన్య, అన్నమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వివాహితపై కత్తితో దాడి

తిరుమలగిరి(సాగర్): వివాహితపై ఓ యువకుడు కత్తితో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన పగిడిమర్రి జ్యోతి అనే వివాహిత పొలానికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన దోరేపల్లి చంటి అనే యువకుడు ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో కత్తితో దాడి చేశాడు. దీంతో జ్యోతికి తీవ్రగాయాలయ్యాయి. రైతులు గమనించి సమాచారాన్ని బాధితురాలు కుటుంబీకులకు చేరవేయడంతో ఆమెను సాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ కేంద్రాస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. యువతిపై దాడి చేసిన నిందితుడు పరారీలో ఉన్నట్లు ఏఎస్‌ఐ ఎల్లయ్య తెలిపారు.

ఆటో, కారు ఢీ

సంఘటన స్థలంలో ఒకరు మృతి, చికిత్స పొందుతూ మరొకరు మృతి

చందంపేట: మండలంలోని ముడుదండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పోల్యానాయక్ తండాకు చెందిన ఇద్దరు గిరిజనులు పనుల కోసం వెళ్లి తిరిగి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం పీఏపల్లి మండలం చిలకమర్రి గ్రామంలో వరినాట్లకు వెళ్ళిన గిరిజనులు ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. గుంటిపల్లి మీదుగా తండాకు చేరుకునే క్రమంలో గుంటిపల్లి స్టేజీ సమీపంలో డిండి నుంచి దేవరకొండకు వస్తున్న కారు ఆటోను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇస్లావత్ బుజ్జి (54) అక్కడి అక్కడే మృతి చెందగా, ఆటోలో ఉన్న మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌కు తరలించిన ఇస్లావత్ హిక్యా (42) చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. మరో మహిళ ఇస్లావత్ బాణి హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దేవరకొండలో మరో ఏడుగురు చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్ళారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వివరాలను సేకరిస్తున్నట్లు ఎస్‌ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

చట్నీస్ నిర్వాహకులపై కేసు నమోదు

నల్లగొండ క్రైం : జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలోని చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులపై నల్లగొండ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చే శారు. టూ టౌన్ ఎస్‌ఓ వీడీఆర్‌ఎల్ ప్రసాద్ తెలిపిన ప్రకారం..చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఆదివారం రాత్రి సమయం ముగిసినా మద్యం విక్రయిస్తుండటంతోపాటు బయటికి మద్యాన్ని విక్రయించడంతో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బెల్టుషాపుల నిర్వాహకుల బైండోవర్

నల్లగొండ క్రైం : అనుమతి లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తున్న 62 మందిని సోమవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ చింతా మోతీరాం తెలిపారు. టు టౌన్ పరిధిలో సమాయానికి మించి మద్యం షాపులను నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

కనగల్: మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్‌షాపులను నిర్వహించే 50 మందిని కనగల్ ఎస్‌ఐ నర్సింహులు సోమవారం తహసీల్దార్ కృష్ణయ్య ఎదుట బైండో వర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ నిబంధ నలకు విరుద్ధంగా గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు.

SWAMI RAMANANDA TIRTHA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
RAMANANDA NAGAR, POST SLBC , NALGONDA- 508004
(Approved by AICTE, PCI - New Delhi, Affiliated to JNTU Hyderabad)
Ph.No: 08682- 230273, 9703063888 E-mail ID: srtipnalgonda@gmail.com
Estd: 2007

ADMISSION TO CATEGORY - 'B' SEATS

Applications are invited for admission into Ist Year M.Pharmacy in the following course from the eligible candidates for Category- 'B' seats for the academic year2017-18.

Course	Intake	Category 'B' Seats	Counseling Code
Pharmaceutics	15	4	SRTN1

Application form & Instructions to Students can be downloaded from www.srtips.co.in or obtained from Administrative office. Filled in application form along with copies of relevant certificates may be submitted in the college office between 10.00 AM and 4.00 PM on all working days on or before 31.08.2017.Tution Fee is Rs.1,10,000 /-per annum . Eligibility & Admission procedure is as per the guidelines of Telangana State Council of Higher Education and Govt.of Telangana

Vemireddy Aravinder Reddy
Chairman

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ANDRAJYOTHI
ఆంధ్రజ్యోతి
CLASSIFIEDS CLASSIFIEDS

For Ads Contact :
9985410677,9985413365, 9985413656, 9985401283, 9700240082, 9985400512

WANTED

★ SBI LIFE నల్లగొండలో బీమా మరియు ఆర్థిక ఉత్పత్తుల పంపిణీకి చురుకైన వ్యక్తులు కావలెను. స్వతంత్ర్య పనివేళలు మరియు అత్యధిక ఆదాయం సంప్ర॥ 9490128620
AJY_10154

టైటిల్‌డీడ్ పోయినది

★ శవ్వ వెంకటేశం తండ్రి యల్లయ్య కొండభీమనపల్లి గ్రామ పంచాయతీలోని కాసారం, మం॥దేవరకొండ. టైటిల్‌డీడ్ నెం: 344245,పట్టానెం: 281, సర్వేనెం: 24/5అ కి సంబందించిన టైటిల్‌డీడ్ బుక్కు బస్సు ప్రయాణంలో పోయినది.దొరికినవారు సం॥ సెల్: 9440867043

లెక్చరర్ ట్రైనింగ్

★ లెక్చరర్స్‌కు శిక్షణ :- నీట్, జెఇఇ, మెయిన్స్, లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం:9885526890. facultypoint@gmail.com. AJH-11522

4 Lines CLASSIFIED
NLG-100/-Only
SRPT-75/-Only
YGT-75/-Only
NLG+SRPT+ YGT (3Dist) 200/-Only

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

1104 యూనియన్ ఎన్నికలకు సమాయత్తం

మునుగోడు : యూనియన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటయ్య కోరారు. మునుగోడులో సోమవారం జరిగిన యూనియన్ డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తమ యూనియన్ అభ్యర్థులను గెలుపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా శ్రమించి పని చేయాలన్నారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం సమావేశంలో నాయకులు ఎం.థామస్, నేరెడ్డి రాంరెడ్డి, పి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, ఎండి అయూబ్, షరీఫ్ పాష, ఎ.నర్సిరెడ్డి, అద్దంకి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి

●ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు రూరల్ : టీఆర్ఎస్‌తోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పలుగ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని కొంపల్లి, వెల్మకన్నె, చీకటిమామిడి, జమస్థాన్‌పల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొంపల్లిలో పశువైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన, వెల్మకన్నెలో మిషన్ భగరీథ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య, సర్పంచ్‌లు బెండె అలువేలు బీరప్ప, వీరమళ్ల నర్సింహాగౌడ్, జీడమడ్ల యశోద భిక్షం, ముంత యాదయ్య, ఎంపీటీసీలు బొడ్డు నర్సింహాగౌడ్, దాం పార్వతి లింగయ్యయాదవ్, గంగనబోయిన సత్తమ్మ, జీడిమడ్ల నర్సమ్మ, ఎంపీడీవో సీతాకుమారి, పశువైద్యాధికారి సీహెచ్ బాబు, వివిధ శాఖల అధికారులు అనంతరెడ్డి, మహేశ్వర్‌రావు, ప్రియాంక, ఆర్ఐ ప్రతాప్ పాల్గొన్నారు.

చొల్లేడులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరిక

టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చొల్లేడు గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం చొల్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చినుముల సత్తయ్యతో పాటు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమాల్లో టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ మేడి నాగలక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్, చొల్లేడు సర్పంచ్ ముప్పా రవీందర్‌రెడ్డి, నాయకులు దాడి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం సత్యం, మేడి యాదయ్య, పూల వెంకన్న, బొడ్డు నాగరాజుగౌడ్, జీడిమడ్ల జలంధర్, మాదగోని మారయ్యగౌడ్, వనం లింగయ్య, పగిళ్ల శ్రీరాములు, మొగుదాల శివ, వనం రఘు, యేసు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులు

బస్సులు పునరుద్ధరించాలని ధర్నా

మర్రిగూడ : మర్రిగూడ నుంచి అంతంపేట, నామాపురం నుంచి మర్రిగూడ మండల కేంద్రానికి నిలిపివేసిన బస్సులను పునరుద్ధరించాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించి విద్యార్థినీ, విద్యార్థులు మర్రిగూడ చౌరస్తాలో సోమవారం రోడ్డుపై బైఠాయింపు చేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్లా మహేందర్, చిలువేరు విష్ణులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మండల కేంద్రానికి రావాలంటే బస్సుల కొరత తీవ్రంగా ఉందన్నారు. అధికారులు స్పందించి బస్సులను పునరుద్దరించాలని కోయు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

మర్రిగూడ : గౌడ కులస్థుల ఆరాధ్యదైవమయిన కాటమయ్యకు అజలాపురం గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో సోమవారం బోనాల ఉత్సవం నిర్వహించారు. మహిళలు కాటమయ్యకు దూప, దీప నైవేధ్యాలు సమర్పించారు. బోనాలను పురవీధులగుండా ఘనగా ఊరేగింపు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంత రాజు గౌడ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

నర్సింహ ఆశయసాధనకు కృషి

దేవరకొండ టౌన్ : డీఎస్సీ నోటిఫికేషన్ జాప్యంతో మనస్థాపానికి గురై నారాయణఖేడ్‌కు చెందిన రామకృష్ణ ఆత్మహత్యకు పాల్పడడాన్ని నిరసిస్తూ సోమవారం దేవరకొండ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొట్టెపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో యువకులు తెగించి ఉద్యమించారని, టీఆర్ఎస్ ప్రభుత్వం వారిఆశలపై నీళ్లు చల్లిందని విమర్శించారు. ఇప్పటికయిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జగన్, రజనీకాంత్, అంజి, అజయ్, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

కొండమల్లేపల్లి : సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగులు టీఎస్‌సీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దివాస్ సామాజిక సెలవుగా ప్రకటించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రాలలో 2004 నుంచి ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకాన్ని రద్దు చేయాలని కోరారు. సెప్టెంబర్ 1న సామాజిక సెలవులో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, సీనియర్ అసిస్టెంట్ రమాకాంత్‌రెడ్డి, వీఆర్‌వోలు, సంఘం కార్యదర్శి మండలి వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటయ్య, చాంద్‌పాష, ఉపాధ్యాయులు రవికుమార్, సంతోష్, కోటేష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

మిజీల్స్, రుబెల్లా టీకాలు వేయించాలి

కొండమల్లేపల్లి : మిజీల్స్, రుబెల్లా, తట్టు టీకాలు వేయించాలని పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రాణి అన్నారు. సోమవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మిజిల్స్ రుబెల్లా తట్టు టీకాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించాలని, ఈ టీకాలు వేస్తే వ్యాధి నిరోధకశక్తితో వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎం తిరుపతమ్మ, రవి, అంగన్‌వాడీ టీచర్ శోభ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి : సెప్టెంబర్ 8న జరిగే విద్యుత్ ఎన్నికల్లో 327 ఐఎన్‌టీయూఈ సంఘం నేతలను గెలిపించాలని సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రం డీఈ కార్యాలయం ఎదుట సంఘం నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు రవికుమార్, నీరంజన్ అలీ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలు రిష్కరించాలని, 327 ఐఎన్‌టీయూఈ యూనియన్‌తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. యూనియన్‌కు పలు యూనియన్‌లు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ అధ్యక్షుడు రాంబాబు, కోశాధికారి జగాల్‌రెడ్డి, జేసీరాం, రుక్మారెడ్డి, చిన్న, జాని, ఠాగూర్, దస్రు, శంకర్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
దేవరకొండ : 7702511532
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9985412698
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా..
9985411402

ఇంటర్వ్యూ

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు

సతీష్‌కుమార్, ఎస్ఐ

ఆంధ్రజ్యోతి : రోడ్డు ప్రమాదాల నివార ణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్ఐ : దేవరకొండ నుంచి డిండికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరించడంతో అతివే గంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గుర వుతున్నారు. వాహనదారులకు రోడ్డు ప్రమా దాలపై అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : మద్యంతాగి వాహనాలు నడిపితే ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్ఐ : తరచుగా వాహనాలు తనిఖీ చేస్తున్నాం. బ్రీత్ ఎనలైజర్‌తో డ్రైవర్లను పరీక్షించి కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : కంబాలపల్లిలో శాంతి భద్రతల పరిస్థితి ఏమిటి?

ఎస్ఐ : కంబాలపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పికెటింగ్ కొనసాగుతుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం.

- చందంపేట

ఆదాయం ఉన్నా సౌకర్యాలు నిల్

చందంపేట : చందంపేట మండలం చిత్రియాల గ్రామా నికి సమీపంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలోని గుట్టలపై వెలి సిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నీటి వసతి లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కోరిన కోరికలు నెరవేర్చే దైవంగా కొలిచే భక్తులు నిత్యం పూజల కోసం ఈ దేవాలయానికి వస్తుం టారు. గతంలో చిత్రియాల, పెద్దమూల, రేకులగడ్డ, గాగిళ్లపూర్ గ్రామాలతోపాటు వాటి పరిధిలోని గిరిజన ఆవాసా ప్రాంతాల వారు ఇక్కడ పూజలు నిర్వహించేవారు. మహబూబ్‌నగర్, నాగ ర్‌కర్నూల్, రంగారెడ్డి, గుంటూరు జిల్లాల నుంచి భక్తులు ఇక్క డికి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. దేవాలయం ఆవరణ లో మంచినీటితో పాటు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఇబ్బందులు పడు తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు ఇక్కడే వంటలు చేసుకుంటారు. వర్షాకాలం, ఎండకాలంలో కుటుంబ సభ్యులతో ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ల కొద్దిదూరం నుంచి నీటిని తెచ్చుకొని ఉపయోగించుకుంటున్నారు. దేవాలయానికి ఆదాయం ఉన్నా భక్తులకు సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దేవాలయ ప్రాంగణంలో కనీస సదుపాయాలు కల్పిం చాలని గ్రామస్తులతో పాటు, భక్తులు కోరుతున్నారు.

- ●రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నీటి వసతిలేక ఇబ్బందులు
- ●దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఇక్కట్లు

రేణుక ఎల్లమ్మ దేవాలయం

నిరుపయోగంగా ఉన్న నీటిట్యాంక్‌లు

ఆలయం వద్ద వసతులు కల్పించాలి

రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద తాగునీటి వసతిలేక ఇబ్బందులు పడుతున్నాం. పూజల కోసం వచ్చి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వర్షాకాలం, ఎండాకాలంలో కుటుంబసభ్యులతో వస్తే వసతులు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆలయం వద్ద నీటివసతితో పాటు షెడ్లు ఏర్పాటు చేయాలి.

- కాకునూరి గోవిందు, చిత్రియాల

అండర్ 19 వాలీబాల్, ఖోఖో క్రీడాకారుల ఎంపిక

దేవరకొండ టౌన్ : అండర్-19 ఇంటర్మీ డియట్ జిల్లాస్థాయి వాలీబాల్, ఖోఖో క్రీడల కు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బిచ్చానాయక్, జూని యర్ లెక్చలర్ల సంఘం అధ్యక్షుడు అశోక్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 30న ప్రభుత్వ జూనియర్ కళాశాల మిర్యాలగూడెంలో క్రీడాకారుల ఎంపిక నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారు లు ఎస్ఎస్‌సీ మెమో, బోనోఫైడ్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

చేయూతనందించడం అభినందనీయం

చింతపల్లి : వికలాంగుల ఆశ్రమానికి పాఠశాల విద్యా ర్థులు చేయూతనందించడం అభినందనీయమని సర్పంచ్ నట్వ అంజనమ్మ అన్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేవ్ ద చిల్డ్రన్ పేరిట రూ.30 వేల 100లను జమచేశారు. రంగారెడ్డి జిల్లా శేరిగూడ సునేత్ర వికలాంగుల ఆశ్రమానికి సోమవారం ఆ నగదును అందజే శారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు డబ్బులను పోగుచేసి వికలాంగుల ఆశ్రమానికి అందించడం హర్షించదగిన విషయమన్నారు. సునేత్ర వికలాంగుల ఆశ్రమ చైర్మన్ డి.పద్మారెడ్డి, మాతృశ్రీ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.అంజన్ గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న పద్మారెడ్డి

చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలి

కొండమల్లేపల్లి : మిజిల్స్ రుబెల్లా, తట్టు టీకాలు వేయిం చాలని పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రాణి అన్నారు. సోమవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మిజిల్స్ రుబెల్లా తట్టు టీకాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించాలని, ఈ టీకాలు వేస్తే వ్యాధి నిరోధకశక్తితో వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎం తిరుపతమ్మ, రవి, అంగన్‌వాడీ టీచర్ శోభ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ ఖాళీలను భర్తీచేయాలి : ఏబీవీపీ

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

దేవరకొండ టౌన్ : డీఎస్సీ నోటిఫికేషన్ జాప్యంతో మన స్థాపానికి గురై నారాయణఖేడ్‌కు చెందిన రామకృష్ణ ఆత్మహత్యకు పాల్పడడాన్ని నిరసిస్తూ సోమవారం దేవరకొండ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొట్టిపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్య మంలో యువకులు తెగించి ఉద్యమించారని, టీఆర్ఎస్ ప్రభుత్వం వారిఆశలపై నీళ్లు చల్లిందని విమర్శించారు. ఇప్పటి కయిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జగన్, రజనీకాం త్, అంజి, అజయ్, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి : సెప్టెంబర్ 8న జరిగే విద్యుత్ ఎన్నికల్లో 327 ఐఎన్‌టీయూసీ సంఘం నేతలను గెలిపించాలని సోమ వారం కొండమల్లేపల్లి మండల కేంద్రం డీఈ కార్యాలయం ఎదుట సంఘం నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు రవికుమార్, నీరంజన్ అలీ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలు రిష్కరించాలని, 327 ఐఎన్‌టీయూసీ యూనియన్‌తోనే సమ స్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. యూనియన్‌కు పలు యూనియన్‌లు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్ర మంలో సంఘం వర్కింగ్ అధ్యక్షుడు రాంబాబు, కోశాధికారి జగాల్‌రెడ్డి, జేసీరాం, రుక్మారెడ్డి, చిన్న, జాని, ఠాగూర్, దస్రు, శంకర్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి70, బెండకాయ40, కాకరకా య40, దొండకాయ40, క్యాబేజీ 45, దోస కాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - అర్జున్‌రెడ్డి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 22వరకు బుక్ చేసుకున్న హెచ్ పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చందంపేట మండలం లో మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

కొండమల్లేపల్లి : సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని సోమవారం తహసీ ల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగులు టీఎస్‌సీపీ ఎస్ ఈఏ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దివాస్ సామాజిక సెలవుగా ప్రకటించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రాలలో 2004 నుంచి ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పింఛన్ పథకాన్ని రద్దు చేయాలని కోరారు. సెప్టెంబర్ 1న సామాజిక సెలవులో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, సీనియర్ అసిస్టెంట్ రమాకాంత్‌రెడ్డి, వీఆర్‌వోలు, సంఘం కార్యదర్శి మండలి వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటయ్య, చాంద్‌పాష, ఉపాధ్యాయులు రవికుమార్, సంతోష్, కోటేష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు **దేవరకొండ : 7702511532**

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు **9985412698**

మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా.. **9985411402**

ఆంధ్రజ్యోతి
nlgtownoffice @ gmail.com
5 నల్లగొండ ***
నల్లగొండ ● మంగళవారం 29 ఆగస్టు 2017
నల్లగొండ । కనగల్ । తిప్పర్తి

లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నేడు

తిప్పర్తి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల కోసం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ జాకటి మోష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 11 గంటల వరకు హాజరుకావాలని కోరారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలను ఆపాలి

నల్లగొండ విద్య: ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల నోటిఫికేషన్‌ను ప్రకటించి నిరుద్యోగుల ఆత్మహత్యలను ఆపాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నారాయణఖేడ్‌లో నిరుద్యోగి రామకృష్ణ ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ తీరుకు నిరసనగా బస్టాండ్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో నిరుద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఉద్యమాలు చేయడంతోనే రాష్ట్రం సాకారమైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మాదిరిగానే ప్రస్తుతం కూడా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని భావించినా అవి వారికి కలలుగానే మిగులుతున్నాయని, నిరాశతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నిమ్మనగోటి రమేష్, బొడ్డు శివ, రావిరాల వరప్రసాద్, శివశంకర్, శ్యాంసుందర్, శ్రీకాంత్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ విద్య: జిల్లాకేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు అతిథి అధ్యాపకులుగా గణిత శాస్త్రం బోధించేందుకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అలివేలుమంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పీజీ గణితంలో 55 శాతం ఉత్తీర్ణతతో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

జానపద పాటలు, నృత్య పోటీల్లో పాల్గొన్న కళాకారులు

జానపదాలు జాతికి పట్టుగొమ్మలు

నల్లగొండ టౌన్: జానపదాలే జాతికి పట్టుగొమ్మలు అని నల్లగొండ ఫిలిమ్ మేకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎన్‌సి.డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం నల్లగొండ ఫిలిమ్స్ మేకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంవీఎన్ విజ్ఞానకేంద్రంలో పాఠశాల విద్యార్థులకు జానపద పాటలు, నృత్య పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి నిర్మించబోయే సినిమాల్లో ఈ పోటీల ద్వారా ఎంపికైన గాయకులకు, నృత్య కళాకారులకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి లక్ష్మీనారాయణ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

బతుకమ్మ చీరల పంపిణీ అభినందనీయం

తిప్పర్తి: తెలంగాణలో మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై అధికారులకు జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ తండు సైదులుగౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారందరికీ చీరల పంపిణీ అయ్యే విధంగా అధికారులు పకడ్బందీగా జాబితా తయారు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, క్రైస్తవుల పండుగలకు ఇస్తున్న మాదిరిగా హిందువులకు ఇవ్వడం ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంరెడ్డి

శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఖాజీరామారం గ్రామస్థులు

నల్లగొండ టౌన్: దళితుల శ్మశానవాటికను ఆక్రమించిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ మండలం ఖాజీరామారం గ్రామ దళితులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 13లో 1.20 ఎకరాల భూమిలో శ్మశానవాటిక ఉంది. దాని అభివృద్ధి కోసం గ్రామస్థులంతా రూ.50వేల చందాలతో రోడ్డు వేయించుకున్నాం. కాని కొంతమంది వ్యక్తులు రోడ్డును ఆక్రమించి శ్మశానవాటికకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాని ఆరోపించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శ్మశానవాటికకు సంబంధించిన హద్దులను నిర్ణయించాలని కోరారు. అనంతరం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొత్త విజయరామారావు, చింతపల్లి సైదులు, సల్వాది సైదులు, బొల్లెద్దు అశోక్, రావిరాల హరిప్రసాద్, శివరాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

1న మహాధర్నాను విజయవంతం చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కనగల్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను సోమవారం కనగల్ మోడల్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్‌నాయక్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం అమలుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అభద్రతభావానికి గురవుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు మేలు జరిగే పాతపింఛన్ విదానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోరుతూ చేపట్టే ధర్నాలో ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు చెకిసింగ్ నాయక్, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు నర్సింహ, అనిత, సంధ్య, లావణ్య, స్వరూప, వెంకటేష్, తిరుమలేష్, సత్తయ్య, ప్రసాద్, శ్రీనివాస్, అరవింద్, చిన్నయ్య. రాజు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

నల్లగొండ విద్య: విద్యార్థులు బంగారు తెలంగాణ నిర్మాణంలో బాగస్వాములు కావాలని టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లగొండ డిగ్రీ కళాశాల టీఆర్ఎస్వీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన, నాణ్యమైన విద్యనందించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు. హాస్టల్స్‌లో సన్న బియ్యం ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు కడుపునిండా భోజనం పెడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కట్టా శ్రీను, నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దగోని వెంకన్న, నాయకులు అరుణ్, భాషు, నవీన్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నీలగిరిలో ఉద్యోగ మేళా

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం టాస్క్ ఆధ్వర్యంలో స్కైక్వాడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లియేనెన్స్ కంపెనీ లిమిటెట్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు 98 మంది అభ్యర్థులు హాజరు కాగా 38 మంది అభ్యర్థులు ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ జిల్లా కోఆర్డినేటర్ సుధీర్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎస్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కనగల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ నర్సింహులు సూచించారు. సోమవారం మండలంలోని బోయనపల్లి గ్రామంలోని గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారింగ్ జానయ్యగౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, శివ అన్నదాతలు రొయ్య అంజయ్య, పర్సన బోయిన వెంకన్న, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

నల్లగొండ టౌన్: వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో రూరల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డిని కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు అదేవిధంగా కొనసాగుతున్నారని, వారికి పదోన్నతులు కల్పించి సీనియర్ అసిస్టెంట్లు సీనియారిటీ ప్రకారం ఏసీటీవోలుగా నియమించాలని కోరారు. డీసీని కలిసిన వారిలో జలాలొద్దిన్, ప్రభాకర్, విక్టర్‌పాల్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

తిప్పర్తి: ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలపై మండలంలోని జంగారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ వేముల నరేష్ ఆధ్వర్యంలో హరితహారం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్ తదితర పథకాలపై ఆట-పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు పైలం సంతోష్, మైనం నాగేందర్, శ్రవణ్, నిర్మల, నరేందర్, గ్రామస్థులు నర్సింహ, జానయ్య, జితేందర్‌రెడ్డి, యాదయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కళాకారులు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు నల్లగొండ : 9985410677, 9985413656, 9985413365
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9985410334, 9985413698
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా.. 9985411392

ఆంధ్రజ్యోతి
5 నల్లగొండ
nlgtownoffice @ gmail.com
నల్లగొండ ● మంగళవారం 29 ఆగస్టు 2017
నల్లగొండ | కనగల్ | తిప్పర్తి

సమాచారం

నీలగిరిలో ఉద్యోగ మేళా

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం టాస్క్ ఆధ్వర్యంలో స్పైక్యాడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లియెనెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు 98 మంది అభ్యర్థులు హాజరు కాగా 38 మంది అభ్యర్థులు ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ జిల్లా కోఆర్డినేటర్ సుధీర్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎస్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కనగల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ నర్సింహులు సూచించారు. సోమవారం మండలంలోని బోయినపల్లి గ్రామంలోని గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారింగ్ జానయ్యగౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, శివ అన్నదాతలు రొయ్య అంజయ్య, పర్వన బోయిన వెంకన్న, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

నల్లగొండ టౌన్: వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో రూరల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డిని కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు అదేవిధంగా కొనసాగుతున్నారని, వారికి పదోన్నతులు కల్పించి సీనియర్ అసిస్టెంట్లు సీనియారిటీ ప్రకారం ఏసీటీవోలుగా నియమించాలని కోరారు. డీసీని కలిసిన వారిలో జలాలొద్దీన్, ప్రభాకర్, విక్టర్‌పాల్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

తిప్పర్తి: ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలపై మండలంలోని జంగారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ వేముల నరేష్ ఆధ్వర్యంలో హరితహారం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్ తదితర పథకాలపై ఆట-పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు పైలం సంతోష్, మైనం నాగేందర్, శ్రవణ్, నిర్మల, నరేందర్, గ్రామస్థులు నర్సింహ, జానయ్య, జితేందర్‌రెడ్డి, యాదయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కళాకారులు

లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నేడు

తిప్పర్తి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల కోసం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ జాకటి మోష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 11 గంటల వరకు హాజరుకావాలని కోరారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలను ఆపాలి

నల్లగొండ విద్య: ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల నోటిఫికేషన్‌ను ప్రకటించి నిరుద్యోగుల ఆత్మహత్యలను ఆపాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నారాయణఖేడ్‌లో నిరుద్యోగి రామకృష్ణ ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ తీరుకు నిరసనగా బస్టాండ్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో నిరుద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఉద్యమాలు చేయడంతోనే రాష్ట్రం సాకారమైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మాదిరిగానే ప్రస్తుతం కూడా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని భావించినా అవి వారికి కలలుగానే మిగులుతున్నాయని, నిరాశతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నిమ్మనగోటి రమేష్, బొడ్డు శివ, రావిరాల వరప్రసాద్, శివశంకర్, శ్యాంసుందర్, శ్రీకాంత్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ విద్య: జిల్లాకేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు అతిథి అధ్యాపకులుగా గణిత శాస్త్రం బోధించేందుకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అలివేలుమంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పీజీ గణితంలో 55 శాతం ఉత్తీర్ణతతో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఖాజీరామారం గ్రామస్థులు

నల్లగొండ టౌన్: దళితుల శ్మశానవాటికను ఆక్రమించిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ మండలం ఖాజీరామారం గ్రామ దళితులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 13లో 1.20 ఎకరాల భూమిలో శ్మశానవాటిక ఉంది. దాని అభివృద్ధి కోసం గ్రామస్థులంతా రూ.50వేల చందాలతో రోడ్డు వేయించుకున్నాం. కాని కొంతమంది వ్యక్తులు రోడ్డును ఆక్రమించి శ్మశానవాటికకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శ్మశానవాటికకు సంబంధించిన హద్దులను నిర్ణయించాలని కోరారు. అనంతరం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొత్త విజయరామారావు, చింతపల్లి సైదులు, సల్వాది సైదులు, బొల్లెద్దు అశోక్, రావిరాల హరిప్రసాద్, శివరాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

1న మహాధర్నాను విజయవంతం చేయాలి

కనగల్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను సోమవారం కనగల్ మోడల్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్‌నాయక్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం అమలుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అభద్రతాభావానికి గురవుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు మేలు జరిగే పాతపింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోరుతూ చేపట్టే ధర్నాలో ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు చెకీసింగ్ నాయక్, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు నర్సింహ, అనిత, సంధ్య, లావణ్య, స్వరూప, వెంకటేష్, తిరుమలేష్, సత్తయ్య, ప్రసాద్, శ్రీనివాస్, అరవింద్, చిన్నయ్య, రాజు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జానపద పాటలు, నృత్య పోటీల్లో పాల్గొన్న కళాకారులు

జానపదాలు జాతికి పట్టుగొమ్మలు

నల్లగొండ టౌన్: జానపదాలే జాతికి పట్టుగొమ్మలు అని నల్లగొండ ఫిలిమ్ మేకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎన్.సి.డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం నల్లగొండ ఫిలిమ్ మేకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంవీఎన్ విజ్ఞానకేంద్రంలో పాఠశాల విద్యార్థులకు జానపద పాటలు, నృత్య పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి నిర్మించబోయే సినిమాల్లో ఈ పోటీల ద్వారా ఎంపికైన గాయకులకు, నృత్య కళాకారులకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి లక్ష్మీనారాయణ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

బతుకమ్మ చీరల పంపిణీ అభినందనీయం

తిప్పర్తి: తెలంగాణలో మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై అధికారులకు జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ తండు సైదులుగౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారందరికీ చీరల పంపిణీ అయ్యే విధంగా అధికారులు పకడ్బందీగా జాబితా తయారు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, క్రైస్తవుల పండుగలకు ఇస్తున్న మాదిరిగా హిందువులకు ఇవ్వడం ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంరెడ్డి

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

నల్లగొండ విద్య: విద్యార్థులు బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లగొండ డిగ్రీ కళాశాల టీఆర్ఎస్వీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన, నాణ్యమైన విద్యనందించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు. హాస్టల్స్‌లో సన్న బియ్యం ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు కడుపునిండా భోజనం పెడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కట్టా శ్రీను, నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దగోని వెంకన్న, నాయకులు అరుణ్, భాను, నవీన్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు నల్లగొండ : 9985410677, 9985413656, 9985413365
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9985410334, 9985413698
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా.. 9985411392

ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం: ఎమ్మెల్యే

మిర్యాలగూడ : ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి మంజూరైన చెక్కులను సోమవారం కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించిన కేసీఆర్ విద్యారంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. పేదలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు జానయ్య, కౌన్సిలర్లు తిరునగరు భార్గవ్, దయాకర్‌రెడ్డి, దుర్గపూడి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల కొరత

● **ఆటపాటలకు దూరమవుతున్న విద్యార్థులు**

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల కొరతతో విద్యార్థులు ఆటపాటలకు దూరమవుతున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో భాగస్వాములను చేసేందుకు అవసరమైన వ్యాయామం ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉండడంతో విద్యార్థులు చదువుకే పరిమితమవుతున్నారు. క్రీడలను ప్రోత్సహిస్తామంటూ ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం పీఈటీల నియామకాలను ఎంతోకాలంగా చేపట్టలేదు. దీంతో క్రీడాభిమానులతో పాటు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సర్కారు బడుల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల నియామకాలకై ఉన్నతాధాకారులకు నివేదికలు పంపాం. పట్టణం, మండల పరిధిలో 4 పాఠశాలల్లోనే పీఈటీల నియామకం జరగలేదు. క్రీడలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచించాం.

-ఎంఈవో

పీఈటీలదే ఇష్టారాజ్యం

క్రీడల్లో విద్యార్థులను ఎంపిక చేయాల్సిన పీఈటీలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. డివిజన్, జిల్లా స్థాయి పాఠశాల క్రీడాకారుల ఎంపికలో పారదర్శకత పాటించకుండా తమ బంధుమిత్రుల పిల్లలను క్రీడలకు ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం పూర్తి స్థాయిలో పీఈటీలను నియమిస్తే క్రీడలలో ఆసక్తిఉన్న విద్యార్థులందరికీ సమానావకాశాలు లభిస్తాయని, ప్రతిభ కల్గిన విద్యార్థులకు తుది జాబితాలో చోటు దక్కుతుందని క్రీడాభిమానులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితి..

మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలో 93 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 14 ఉన్నత పాఠశాలలు, 13 ప్రాథమికోన్నత పాఠశాలలు, కెజీపీఎస్, ట్రైబల్ వెల్ఫేర్, మోడల్, మూగ, చెవిటి పాఠశాలలు ఒక్కోటి ఉండగా 62 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 11,308మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా17 ఉన్నత పాఠశాలల్లో పీడీ, పీఈటీల నియామకం జరగాల్సిఉండగా కేవలం 13 పాఠశాలల్లోనే క్రీడోపాధ్యాయులున్నారు. మరో 4 పాఠశాలల్లో పీఈటీల కొరత ఉంది.

దరఖాస్తుల ఆహ్వానం

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల పాఠశాలలోని 6, 7 తరగతుల్లోని ఖాళీలకు ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈవో వీరయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 9ఖాళీలు, 7వ తరగతిలో 15సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత గల విద్యార్థులు పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌ను కానీ, మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 9703542520, 7993354878 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

మాడ్గులపల్లి : గ్రామ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తోపుచర్ల సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ అన్నారు. సోమవారం మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గున్‌రెడ్డిగూడెం గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, అంజయ్య, వెంకన్న, శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

మిర్యాలగూడ రూరల్: మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని అవంతీపురం బదిర ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ సీతారామరావు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిటిల్‌ఫ్లవర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365
హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ — జయ జానకి నాయక
శ్రీనివాస — ఫిదా
వెంకటేశ్వర — నేనే రాజు నేనేమంత్రి
● మిర్యాలగూడ టౌన్

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

మిర్యాలగూడ అర్బన్: జనాభా ప్రాతిపదికన బీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా జరిగిన బీసీ విద్యార్థి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జనాభాలో 80శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు సరిపడా స్థాయిలో కల్పించక పోవడంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో సముచిత స్థానాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న మిర్యాలగూడ నుంచి నల్లగొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం బీసీ యువ విద్యార్థి పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ జె. రాజు, ఇళ్ల గణేష్, నాగభూషణం, ప్రవీణ్, ఉపేందర్, శ్రీకాంత్, అబి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బీసీ భవన్ నిర్మించాలి

హైదరాబాద్‌లో బీసీ భవన్ నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ చారి అన్నారు. సోమవారం స్థానిక బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీసీ సామాజికవర్గంలోని ఉపకులాల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా రాజధానితో పాటు నియోజకవర్గ స్థాయిలో బీసీ భవన్‌లను ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండల్, శరత్, ప్రశాంత్, పవన్, వెంకన్న, జనార్ధన్, సాయి, వీరబాబు, హరి, అజయ్ తదితరులున్నారు.

'సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టాలి'

మిర్యాలగూడ టౌన్ : సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1ని సీపీఎస్ విద్రోహదినంగా భావించి ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టాలని సీపీఎస్ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, ఠాకూర్ సురేందర్‌సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులు పదవి విరమణ పొందిన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నరహరి ప్రసాద్, పంకజ్‌రెడ్డి, యాకూబ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కనకదుర్గ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న కనకదుర్గాదేవి ఆలయ పనులు పూర్తి చేయడానికి గ్రామంలోని ప్రజలు పార్టీలకతీతంగా ముందుకు రావాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో కనకదుర్గాదేవి ఆలయ పనులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో దేవతలను పూజించాలని, దానికోసం గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి: ఎంఈవో

విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఎంఈవో

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఈవో చాంప్లానాయక్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించిన డివిజన్ లెవల్ అండర్-14 క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పరశురాములు, పీడీలు సత్యనారాయణరాజు, యుగేందర్‌రెడ్డి, కరుణాకర్, రత్నం, స్థానిక కౌన్సిలర్ నూకల కవితవేణుగోపాల్, మనోహరి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

ఆవోపా ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్: ఆవోపా ఆధ్వర్యంలో ఉత్తమ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు సోమవారం ఆర్థికసహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆవోపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి మురహరి, గుంటూరు జనార్ధన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకపోవడంతో సంస్థ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకటాద్రి, శంకరయ్య, లక్ష్మీకాంతం, రఘునాథ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
మిర్యాలగూడ: 9985401283, 7893678763
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9985411407
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా..
9985411042

ఆంధ్రజ్యోతి
5 మిర్యాలగూడ
jyothimiryalguda
@gmail.com
నల్లగొండ ● మంగళవారం 29 ఆగస్టు 2017
మిర్యాలగూడ | వేములపల్లి | దామరచర్ల | అడవిదేవులపల్లి | మాడ్గులపల్లి

ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం: ఎమ్మెల్యే

మిర్యాలగూడ : ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి మంజూరైన చెక్కులను సోమవారం కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించిన కేసీఆర్ విద్యారంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. పేదలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు జానయ్య, కౌన్సిలర్లు తిరునగరు భార్గవ్, దయాకర్‌రెడ్డి, దుర్గపూడి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల పాఠశాలలోని 6, 7 తరగతుల్లోని ఖాళీలకు ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈవో వీరయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 9ఖాళీలు, 7వ తరగతిలో 15సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత గల విద్యార్థులు పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌ను కానీ, మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 9703542520, 7993354878 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

మాడ్గులపల్లి : గ్రామ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తోపుచర్ల సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ అన్నారు. సోమవారం మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గున్‌రెడ్డిగూడెం గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, అంజయ్య, వెంకన్న, శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

మిర్యాలగూడ రూరల్: మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని అవంతీపురం బదిర ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ సీతారామరావు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిటిల్‌ఫ్లవర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల కొరత

● ఆటపాటలకు దూరమవుతున్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల కొరతతో విద్యార్థులు ఆటపాటలకు దూరమవుతున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో భాగస్వాములను చేసేందుకు అవసరమైన వ్యాయామం ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉండడంతో విద్యార్థులు చదువుకే పరిమితమవుతున్నారు. క్రీడలను ప్రోత్సహిస్తామంటూ ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం పీఈటీల నియామకాలను ఎంతోకాలంగా చేపట్టలేదు. దీంతో క్రీడాభిమానులతో పాటు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సర్కారు బడుల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీల నియామకాలకై ఉన్నతాధాకారులకు నివేదికలు పంపాం. పట్టణం, మండల పరిధిలో 4 పాఠశాలల్లోనే పీఈటీల నియామకం జరగలేదు. క్రీడలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచించాం.

-ఎంఈవో

పీఈటీలదే ఇష్టారాజ్యం

క్రీడల్లో విద్యార్థులను ఎంపిక చేయాల్సిన పీఈటీలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. డివిజన్, జిల్లా స్థాయి పాఠశాల క్రీడాకారుల ఎంపికలో పారదర్శకత పాటించకుండా తమ బంధుమిత్రుల పిల్లలను క్రీడలకు ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పీఈటీలను నియమిస్తే క్రీడలలో ఆసక్తిఉన్న విద్యార్థులందరికీ సమానావకాశాలు లభిస్తాయని, ప్రతిభ కల్గిన విద్యార్థులకు తుది జాబితాలో చోటు దక్కుతుందని క్రీడాభిమానులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితి..

మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలో 93 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 14 ఉన్నత పాఠశాలలు, 13 ప్రాథమికోన్నత పాఠశాలలు, కెజీపీఎస్, ట్రైబల్ వెల్ఫేర్, మోడల్, మూగ, చెవిటి పాఠశాలలు ఒక్కోటి ఉండగా 62 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 11,308మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా17 ఉన్నత పాఠశాలల్లో పీడీ, పీఈటీల నియామకం జరగాల్సిఉండగా కేవలం 13 పాఠశాలల్లోనే క్రీడోపాధ్యాయులున్నారు. మరో 4 పాఠశాలల్లో పీఈటీల కొరత ఉంది.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

మిర్యాలగూడ అర్బన్: జనాభా ప్రాతిపదికన బీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా జరిగిన బీసీ విద్యార్థి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జనాభాలో 80శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు సరిపడా స్థాయిలో కల్పించకపోవడంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో సముచిత స్థానాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న మిర్యాలగూడ నుంచి నల్లగొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం బీసీ యువ విద్యార్థి పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ జె. రాజు, ఇళ్ల గణేష్, నాగభూషణం, ప్రవీణ్, ఉపేందర్, శ్రీకాంత్, అభి తదితరులు పాల్గొన్నారు.

బీసీ భవన్ నిర్మించాలి

హైదరాబాద్‌లో బీసీ భవన్ నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ చారి అన్నారు. సోమవారం స్థానిక బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీసీ సామాజికవర్గంలోని ఉపకులాల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా రాజధానితో పాటు నియోజకవర్గ స్థాయిలో బీసీ భవన్‌లను ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండల్, శరత్, ప్రశాంత్, పవన్, వెంకన్న, జనార్థన్, సాయి, వీరబాబు, హరి, అజయ్ తదితరులున్నారు.

పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రీడల్లోనూ రాణించాలి: ఎంఈవో

విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఎంఈవో

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఈవో చాంప్లానాయక్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించిన డివిజన్ లెవల్ అండర్-14 క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పరశురాములు, పీడీలు సత్యనారాయణరాజు, యుగేందర్‌రెడ్డి, కరుణాకర్, రత్నం, స్థానిక కౌన్సిలర్ నూకల కవితవేణుగోపాల్, మనోహరి పాల్గొన్నారు.

‘సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టాలి’

మిర్యాలగూడ టౌన్ : సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహదినంగా భావించి ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టాలని సీపీఎస్ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, ఠాకూర్ సురేందర్‌సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులు పదవి విరమణ పొందిన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నరహరి ప్రసాద్, పంకజ్‌రెడ్డి, యాకూబ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

ఆవోపా ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్: ఆవోపా ఆధ్వర్యంలో ఉత్తమ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు సోమవారం ఆర్థికసహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆవోపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి మురహరి, గుంటూరు జనార్థన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకపోవడంతో సంస్థ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకటాద్రి, శంకరయ్య, లక్ష్మికాంతం, రఘునాథ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న కనకదుర్గాదేవి ఆలయ పనులు పూర్తి చేయడానికి గ్రామంలోని ప్రజలు పార్టీలకతీతంగా ముందుకు రావాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో కనకదుర్గాదేవి ఆలయ పనులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో దేవతలను పూజించాలని, దానికోసం గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ — జయ జానకి నాయక
శ్రీనివాస — ఫిదా
వెంకటేశ్వర నేనే రాజు నేనేమంత్రి
● మిర్యాలగూడ టౌన్

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు మిర్యాలగూడ: 9985401283, 7893678763
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9985411407
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా.. 9985411042

సమ్మెలోకి 'పుర' కార్మికులు

● జిల్లా వ్యాప్తంగా 1244 మంది సమ్మెకు సై ● రెండు రోజుల పాటు నిరసనలు
● పలు కార్మిక సంఘాల మద్దతు ● నిలిచిపోనున్న చెత్త సేకరణ

(రామగిరి)

పట్టణమంతా శుభ్రంగా ఉండడానికి పుర కార్మికులే కీలక పాత్ర పోషిస్తున్నారనటంలో అతిశయోక్తి కాదు. వారు ఎన్ని రోగాల బారిన పడుతున్నా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని చెప్పవచ్చు. మురుగుకాల్వల్లో దిగుతూ మురుగునంతా శుభ్రం చేయటంతో పాటు పలు వీధులను అందంగా తీర్చిదిద్దుతున్న పుర కార్మికులు నేడు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలంటూ కొన్నేళ్లుగా పోరాటు చేస్తున్నా సమస్యకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వాలెన్ని మారినా తమ వ్యథ పట్టించుకోవడం లేదని మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కార్మికులతో సమానంగా మునిసిపాలిటీలో పనిచేసే కార్మికులకు వేతనాలు ఇవ్వాలని మరోసారి పోరాటానికి దిగుతున్నారు. ఈ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా 29, 30తేదీల్లో జరుగుతుంది. ఈ కార్మికుల సమ్మెకు రాష్ట్ర వ్యాప్తంగా 8 కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతుండగా జిల్లాలో మాత్రం ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ వంటి కార్మిక సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి. ఈ రెండు రోజుల సమ్మె అనంతరం ప్రభుత్వం నుంచి చర్చలకు ఆహ్వానం అందకపోతే మునిసిపల్ కార్మికసంఘాల జేఏసీ కార్యాచరణ మరింత తీవ్రరూపం దాల్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.

1244 మంది కార్మికులు

ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడ మునిసిపాలిటీలతో పాటు దేవరకొండ, హుజూర్‌నగర్ నగర పంచాయతీల్లో 1244మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, కార్పొరేషన్లలో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కార్మికులకు వారి కేటగిరీలను బట్టి నెలకు రూ.12 వేల నుంచి రూ.17,500 వరకు నిర్ణయించి అమలు చేయాలని గతేడాది ఫిబ్రవరిలో జీవో నెంబర్ 44 విడుదలైంది. జీవో విడుదలై 18 నెలలు గడుస్తున్నా ఆ జీవో అమలు మాత్రం కావటం లేదు. దీంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా పొందలేని పరిస్థితిలో కొంతమంది కార్మికులు ఉన్నారు. దీంతో తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు.

గతంలో 40 రోజుల పాటు సమ్మె..

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మునిసిపాలిటీలో పనిచేసే కార్మికులు 2015 జూలై మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 40 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దానిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 5 మునిసిపాలిటీలు, 2 నగర పంచాయతీల కార్మికులు కూడా పాల్గొన్నారు. అప్పట్లో నిర్వహించిన సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చెత్త కుప్పలు ఎక్కడికక్కడ నిలిచిపోయిన విషయం కూడా తెలిసిందే.

నిలిచిపోనున్న చెత్త సేకరణ..

జిల్లాలో సుమారు 270 టన్నుల చెత్త ప్రతి రోజూ ఉత్పన్నం కానుంది. కార్మికుల సమ్మె కారణంగా ఈ రెండు రోజుల పాటు 540 టన్నుల చెత్త ఎక్కడికక్కడే నిలిచిపోనుంది. దాంతో జిల్లాలోని పలు వీధులన్నీ అపరిశుభ్రంగా మారే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా మండపాల వద్ద పారిశుద్ధ్యం చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో కార్మికుల సమ్మెతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనున్నారు.

డిమాండ్లు ఇవీ..

- హైదరాబాద్ కార్పొరేషన్‌లో కార్మికులకు ఇస్తున్న మాదిరిగా మునిసిపాలిటీలో కూడా వేతనాలు ఇవ్వాలి. లేదా జీవో నంబర్ 14 నైనా అమలుచేయాలి.
- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.
- మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.
- పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలను ఖచ్చితంగా నిర్వహించాలి.
- గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న కొత్త మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లించాలి.
- మునిసిపల్ కార్మికులకు ప్రాధాన్యమిచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.
- కాంట్రాక్ట్ కార్మికులందరికీ సబ్బులు, నూనెలు, చెప్పులు, రక్షణ పరికరాలు ఇవ్వాలి.

జీవో నెంబర్ 14 విడుదలై దాదాపు 18 నెలలవుతోంది. నాటి నుంచి జీవో ప్రకారం వచ్చే వేతనం ఒక్కో కార్మికుడు మునిసిపాలిటీ, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది నష్టపోయిన మొత్తం..

విభాగం	జీవో ప్రకారం	మునిసిపాలిటీ	నష్టపోయిన మొత్తం	నగర పంచాయతీ	నష్టపోయిన మొత్తం
పారిశుధ్య కార్మికుడు	12000	8300	66,600	7300	1,84,600
డ్రైవర్, ఎలక్ట్రీషియన్	15000	8300	1,20,600	7300	1,38,600
జూ.అ, బి.క.	17500	8300	1,65,600	7300	1,83,600

జేఏసీ పిలుపు నిరవధిక సమ్మె

● దండెంపల్లి సత్తయ్య, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

మునిసిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మునిసిపల్ కార్మిక సంఘ జేఏసీ పిలుపు మేరకు మూడేళ్లుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేశాం. నిరసనలు, ధర్నాలు, నిరవధిక సమ్మె కూడా నిర్వహించినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఈ సారి కూడా సమస్య పరిష్కారం కాకుంటే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరోసారి ఉద్యమం నిర్వహిస్తాం.

సమస్య ఏర్పడకుండా చర్యలు

● రాజేందర్‌కుమార్, మునిసిపల్ కమిషనర్

జిల్లా కేంద్రంలో పారిశుధ్య సమస్య ఏర్పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. రెగ్యులర్ సిబ్బందిని పారిశుధ్య విభాగంలో పని చేయిస్తాం. అవసరమైతే కార్యాలయంలో పని చేసే సిబ్బందిని కూడా ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

కేజీవీబీ ఉద్యోగుల సమస్యలను

వెంటనే పరిష్కరించాలి

● యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేజీవీబీ ఉపాధ్యాయులు

నల్లగొండ టౌన్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీవీబీలలో పనిచేస్తున్న స్పెషలాఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లు, ఇతర ఉద్యోగులు, సిబ్బందికి ఆర్‌పీఎస్-2015కు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. సెలవులు, ఉద్యోగ భద్రత వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయకపోగా, సుప్రీంకోర్టు తీర్పునను సరించి సమాన పనికి సమాన వేతనం కూడా చెల్లిండచం లేదని ఆరోపించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, రాష్ట్ర కార్యదర్శి ఎన్. సరళ, ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య, కె.గోవర్ధన్, పోలె వెంకటయ్య, నాయకులు గేరా నర్సింహ, పి.రాజశేఖర్, సోమయ్య, నలపరాజు వెంకన్న, లక్ష్మీకాంతమ్మ, ఆరీఫా, ప్రగతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి

ధర్నాలో మాట్లాడుతున్న భిక్షపతి

నల్లగొండ టౌన్: ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు నింపే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం నూతన పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టి పింఛన్ నిధులను షేర్ మార్కెట్‌కు తరలించిందని ఆరోపించారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఆందోళనను విస్మరించి పీఎఫ్ఆర్‌డీఏను చట్టబద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపు 250 మంది సీపీఎస్ ఉద్యోగులు చనిపోయినా వారికి ఎలాంటి పింఛన్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ పరిధి నుంచి వైదొలగాలని అన్నారు. పింఛన్ అనేది ఉద్యోగి ప్రాథమిక హక్కు అని, సుప్రీం కోర్టు చేసిన సూచనలను అమలు చేయాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవదాసు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడె రామకృష్ణ, ఉడావత్ లచ్చిరాం, డివిజన్ అధ్యక్షుడు టి.వెంకటయ్య, కె.విజయ్‌కుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి, పీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ చుక్కా సైదులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టెల శివ, మధు, జార్జి, నాగయ్య, మోహన్, రంజిత్, భాగ్యలక్ష్మి, నగేష్, స్వర్ణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంచి మాట

ప్రపంచంలోని పుస్తకాలు లెక్కలేనన్ని ఉన్నాయి. కానీ మనకున్న సమయం చాలా తక్కువ, అందువల్ల మనకు అవసరమైన దాన్ని ఒంటబట్టించు కోవడమే జ్ఞానం

● స్వామి వివేకానంద

ఉత్తమ అధికారులకు క్రీడాకారుల సంక్షేమ సంఘం

ఆధ్వర్యంలో సన్మానం

నల్లగొండ స్పోర్ట్స్: పట్టణ క్రీడాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జీ కళాశాల మైదానంలో సోమవారం ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న క్రీడా సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. డీఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ నిమ్మల పిచ్చయ్య, సెరికల్చర్ అధికారి ఎర్ర ముత్యాలు, ఆర్ఎస్ఐ దాచేపల్లి శ్రీనివాస్, అధికారి యాకూబ్ నాయక్, షరీఫ్, బొడ్డుపల్లి కిషన్, శంభులింగంలను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభం శేఖర్‌గౌడ్, చైర్మన్ లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, సభ్యులు వెంకటేశ్వర్లు, పి.కృష్ణమూర్తి, శ్రీనివాస్, రామచంద్రయ్య, రమేష్, హుస్సేన్, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ విద్య: జిల్లాలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి డీఈవో కార్యాలయం నుంచి సహకారం పొందేందుకు ఆసక్తి కలిగిన మదర్సా నాజిమ్‌ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు సెప్టెంబర్ 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు జడ్పీ సమావేశం

నల్లగొండ: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఈనెల 30, 31వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీఈవో హనుమానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీశిశు సంక్షేమశాఖతో పాటు వర్క్స్ అండ్ ఫైనాన్స్ కమిటీ సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత రోజుల్లో ఇతర స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

రేపటి నుంచి డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

నల్లగొండ విద్య: నల్లగొండ రెవెన్యూ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ఈనెల 30, 31వ తేదీల్లో స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీఈవో చంద్రమోహన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని క్రీడాకారులు మండల స్థాయి నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని సూచించారు. ఈనెల 30న బాలురు, 31న అండర్-14 బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ క్రీడపై ఆసక్తిని పెంపొందించుకొని రాణించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగిరెడ్డి, డివిజన్ కార్యదర్శి దగ్గుపాటి విమల, పీఈటీలు నర్సిరెడ్డి, పి.కృష్ణమూర్తిగౌడ్ పాల్గొన్నారు.

సమ్మెలోకి 'పుర' కార్మికులు

● జిల్లా వ్యాప్తంగా 1244 మంది సమ్మెకు సై ● రెండు రోజుల పాటు నిరసనలు
● పలు కార్మిక సంఘాల మద్దతు ● నిలిచిపోనున్న చెత్త సేకరణ

(రామగిరి)

పట్టణమంతా శుభ్రంగా ఉండడానికి పుర కార్మికులే కీలక పాత్ర పోషిస్తున్నారనటంలో అతిశయోక్తి కాదు. వారు ఎన్ని రోగాల బారిన పడుతున్నా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని చెప్పవచ్చు. మురుగుకాల్వల్లో దిగుతూ మురుగునంతా శుభ్రం చేయటంతో పాటు పలు వీధులను అందంగా తీర్చిదిద్దుతున్న పుర కార్మికులు నేడు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలంటూ కొన్నేళ్లుగా పోరాటు చేస్తున్నా సమస్యకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వాలెన్ని మారినా తమ వ్యథ పట్టించుకోవడం లేదని మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కార్మికులతో సమానంగా మునిసిపాలిటీలో పనిచేసే కార్మికులకు వేతనాలు ఇవ్వాలని మరోసారి పోరాటానికి దిగుతున్నారు. ఈ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా 29, 30తేదీల్లో జరుగుతుంది. ఈ కార్మికుల సమ్మెకు రాష్ట్ర వ్యాప్తంగా 8 కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతుండగా జిల్లాలో మాత్రం ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ వంటి కార్మిక సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి. ఈ రెండు రోజుల సమ్మె అనంతరం ప్రభుత్వం నుంచి చర్చలకు ఆహ్వానం అందకపోతే మునిసిపల్ కార్మికసంఘాల జేఏసీ కార్యాచరణ మరింత తీవ్రరూపం దాల్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.

1244 మంది కార్మికులు

ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడ మునిసిపాలిటీలతో పాటు దేవరకొండ, హుజూర్‌నగర్ నగర పంచాయతీల్లో 1244మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, కార్పొరేషన్లలో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కార్మికులకు వారి కేటగిరీలను బట్టి నెలకు రూ.12 వేల నుంచి రూ.17,500 వరకు నిర్ణయించి అమలు చేయాలని గతేడాది ఫిబ్రవరిలో జీవో నెంబర్ 44 విడుదలైంది. జీవో విడుదలై 18 నెలలు గడుస్తున్నా ఆ జీవో అమలు మాత్రం కావటం లేదు. దీంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా పొందలేని పరిస్థితిలో కొంతమంది కార్మికులు ఉన్నారు. దీంతో తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు.

గతంలో 40 రోజుల పాటు సమ్మె..

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మునిసిపాలిటీలో పనిచేసే కార్మికులు 2015 జూలై మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 40 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దానిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 5 మునిసిపాలిటీలు, 2 నగర పంచాయతీల కార్మికులు కూడా పాల్గొన్నారు. అప్పట్లో నిర్వహించిన సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చెత్త కుప్పలు ఎక్కడికక్కడ నిలిచిపోయిన విషయం కూడా తెలిసిందే.

నిలిచిపోనున్న చెత్త సేకరణ..

జిల్లాలో సుమారు 270 టన్నుల చెత్త ప్రతి రోజూ ఉత్పన్నం కానుంది. కార్మికుల సమ్మె కారణంగా ఈ రెండు రోజుల పాటు 540 టన్నుల చెత్త ఎక్కడికక్కడే నిలిచిపోనుంది. దాంతో జిల్లాలోని పలు వీధులన్నీ అపరిశుభ్రంగా మారే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా మండపాల వద్ద పారిశుధ్యం చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో కార్మికుల సమ్మెతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనున్నారు.

డిమాండ్లు ఇవీ..

- హైదరాబాద్ కార్పొరేషన్‌లో కార్మికులకు ఇస్తున్న మాదిరిగా మునిసిపాలిటీలో కూడా వేతనాలు ఇవ్వాలి. లేదా జీవో నంబర్ 14 నైనా అమలుచేయాలి.
- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.
- మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.
- పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలను ఖచ్చితంగా నిర్వహించాలి.
- గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న కొత్త మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లించాలి.
- మునిసిపల్ కార్మికులకు ప్రాధాన్యమిచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.
- కాంట్రాక్ట్ కార్మికులందరికీ సబ్బులు, నూనెలు, చెప్పులు, రక్షణ పరికరాలు ఇవ్వాలి.

జీవో నెంబర్ 14 విడుదలై దాదాపు 18 నెలలవుతోంది. నాటి నుంచి జీవో ప్రకారం వచ్చే వేతనం ఒక్కో కార్మికుడు మునిసిపాలిటీ, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది నష్టపోయిన మొత్తం..

విభాగం	జీవో ప్రకారం	మునిసిపాలిటీ	నష్టపోయిన మొత్తం	నగర పంచాయతీ	నష్టపోయిన మొత్తం
పారిశుధ్య కార్మికుడు	12000	8300	66,600	7300	1,84,600
డ్రైవర్, ఎలక్ట్రీషియన్	15000	8300	1,20,600	7300	1,38,600
జూ.అ, బి.క.	17500	8300	1,65,600	7300	1,83,600

జేఏసీ పిలుపు నిరవధిక సమ్మె

● దండెంపల్లి సత్తయ్య, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

మునిసిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మునిసిపల్ కార్మిక సంఘ జేఏసీ పిలుపు మేరకు మూడేళ్లుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేశాం. నిరసనలు, ధర్నాలు, నిరవధిక సమ్మె కూడా నిర్వహించినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఈ సారి కూడా సమస్య పరిష్కారం కాకుంటే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరోసారి ఉద్యమం నిర్వహిస్తాం.

సమస్య ఏర్పడకుండా చర్యలు

● రాజేందర్‌కుమార్, మునిసిపల్ కమిషనర్

జిల్లా కేంద్రంలో పారిశుధ్య సమస్య ఏర్పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. రెగ్యులర్ సిబ్బందిని పారిశుధ్య విభాగంలో పని చేయిస్తాం. అవసరమైతే కార్యాలయంలో పని చేసే సిబ్బందిని కూడా ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

కేజీవీబీ ఉద్యోగుల సమస్యలను

వెంటనే పరిష్కరించాలి

● యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేజీవీబీ ఉపాధ్యాయులు

నల్లగొండ టౌన్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీవీబీలలో పనిచేస్తున్న స్పెషలాఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లు, ఇతర ఉద్యోగులు, సిబ్బందికి ఆర్పీఎస్-2015కు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. సెలవులు, ఉద్యోగ భద్రత వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయకపోగా, సుప్రీంకోర్టు తీర్పుననుసరించి సమాన పనికి సమాన వేతనం కూడా చెల్లించడం లేదని ఆరోపించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, రాష్ట్ర కార్యదర్శి ఎన్. సరళ, ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య, కె.గోవర్ధన్, పోలె వెంకటయ్య, నాయకులు గేరా నర్సింహ, పి.రాజశేఖర్, సోమయ్య, నలపరాజు వెంకన్న, లక్ష్మీకాంతమ్మ, ఆరీఫా, ప్రగతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి

ధర్నాలో మాట్లాడుతున్న భిక్షపతి

నల్లగొండ టౌన్: ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు నింపే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం నూతన పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టి పింఛన్ నిధులను షేర్ మార్కెట్‌కు తరలించిందని ఆరోపించారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఆందోళనను విస్మరించి పీఎఫ్ఆర్‌డీఏను చట్టబద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపు 250 మంది సీపీఎస్ ఉద్యోగులు చనిపోయినా వారికి ఎలాంటి పింఛన్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ పరిధి నుంచి వైదొలగాలని అన్నారు. పింఛన్ అనేది ఉద్యోగి ప్రాథమిక హక్కు అని, సుప్రీం కోర్టు చేసిన సూచనలను అమలు చేయాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవదాసు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడె రామకృష్ణ, ఉడావత్ లచ్చిరాం, డివిజన్ అధ్యక్షుడు టి.వెంకటయ్య, కె.విజయ్‌కుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి, పీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ చుక్కా సైదులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టెల శివ, మధు, జార్జి, నాగయ్య, మోహన్, రంజిత్, భాగ్యలక్ష్మి, నగేష్, స్వర్ణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంచి మాట

ప్రపంచంలోని పుస్తకాలు లెక్కలేనన్ని ఉన్నాయి. కానీ మనకున్న సమయం చాలా తక్కువ, అందువల్ల మనకు అవసరమైన దాన్ని ఒటుబట్టించు కోవడమే జ్ఞానం

● స్వామి వివేకానంద

ఉత్తమ అధికారులకు క్రీడాకారుల సంక్షేమ సంఘం

ఆధ్వర్యంలో సన్మానం

నల్లగొండ స్పోర్ట్స్: పట్టణ క్రీడాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న క్రీడా సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. డీఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ నిమ్మల పిచ్చయ్య, సెరికల్చర్ అధికారి ఎర్ర ముత్యాలు, ఆర్ఎస్ఐ దాచేపల్లి శ్రీనివాస్, అధికారి యాకూబ్ నాయక్, షరీఫ్, బొడ్డుపల్లి కిషన్, శంభులింగంలను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభం శేఖర్‌గౌడ్, చైర్మన్ లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, సభ్యులు వెంకటేశ్వర్లు, పి.కృష్ణమూర్తి, శ్రీనివాస్, రామచంద్రయ్య, రమేష్, హుస్సేన్, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ విద్య: జిల్లాలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి డీఈవో కార్యాలయం నుంచి సహకారం పొందేందుకు ఆసక్తి కలిగిన మదర్సా నాజిమ్‌ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు సెప్టెంబర్ 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు జడ్పీ సమావేశం

నల్లగొండ: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఈనెల 30, 31వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీఈవో హనుమానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీశిశు సంక్షేమశాఖతో పాటు వర్క్స్ అండ్ ఫైనాన్స్ కమిటీ సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత రోజుల్లో ఇతర స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

రేపటి నుంచి డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

నల్లగొండ విద్య: నల్లగొండ రెవెన్యూ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ఈనెల 30, 31వ తేదీల్లో స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీఈవో చంద్రమోహన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని క్రీడాకారులు మండల స్థాయి నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని సూచించారు. ఈనెల 30న బాలురు, 31న అండర్-14 బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ క్రీడపై ఆసక్తిని పెంపొందించుకొని రాణించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగిరెడ్డి, డివిజన్ కార్యదర్శి దగ్గుపాటి విమల, పీఈటీలు నర్సిరెడ్డి, పి.కృష్ణమూర్తిగౌడ్ పాల్గొన్నారు.

ఆటల్లేక..!

● వ్యాయామ ఉపాధ్యాయులు కరువు

(కలెక్టరేట్, సూర్యాపేట)

పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, సరైన మైదానాలు, సామగ్రి లేక విద్యార్థులకు క్రీడలకు దూరమవుతున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1277 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 1002 ప్రభుత్వ పాఠశాలల్లో 223 ఉన్నత, 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు 275 ఉన్నాయి. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి. కాగా, జిల్లాలో కేవలం 118 పీఈటీ పోస్టులు ఉన్నాయి. అందులో 98 పీఈటీ, 20 పీడీ పోస్టులు. వీటిలో పీఈటీలు 12, ఒక పీడీ పోస్టు ఖాళీగా ఉంది. 189 పాఠశాలలకు పీఈటీలు లేరు. దీంతో జిల్లాలో చాలా పాఠశాలల్లో కొంత మంది పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

అట కెక్కిన క్రీడా శిక్షణ

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలంటే సరైన వసతులు ఉండాలి. కానీ పలు పాఠశాలల్లో మైదానాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, సామగ్రి లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించడం లేదు. పాఠ్యాంశాలు బోధించేందుకు ఉపాధ్యాయులు లేని చోట విద్యావాలంటీర్లను నియమిస్తున్నట్టే వ్యాయామ ఉపాధ్యాయులను సైతం నియమిస్తే పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు అమలయ్యేనా...

పాఠశాలల్లో వ్యాయామ విద్యను పాఠ్యాంశంగా చేయనుండడంతో పీరియడ్స్ తగ్గనున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవో 74 ప్రకారం వారానికి ఆరు వ్యాయామ క్లాసులు నిర్వహించే వారు. ప్రస్తుత ప్రభుత్వం దాన్ని మూడు పీరియడ్లకు కుదించింది. కొత్తగా వ్యాయామ విద్యను ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దాని ప్రకారం జిల్లాలో 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటికి కూడా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాల్సి ఉంది. వ్యాయామ విద్యను ఐదు అంశాలుగా విభజించి ప్రతి విద్యార్థి కనీసం 15 రకాల ఆటల్లో శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందులో ముఖ్యంగా యోగ, మాస్‌డ్రిల్, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, తదితర ఆటలు ఉన్నాయి. ఇవి అమలు కావాలంటే పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, మైదానాలు, సామగ్రి అవసరం. ప్రతి 220 మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో పీడీ పోస్టు, 250 మంది విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టు కోసం గత ఏడాది జీవో జారీ అయినా నేటికీ అది అమలుకు నోచుకోలేదు.

పూర్తి స్థాయిలో లేని వ్యాయామ ఉపాధ్యాయులు

సరైన క్రీడామైదానాలు, సామగ్రి కరువు

నిధులు విడుదల చేయని ప్రభుత్వం

క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకు ఆటపాటలతో కూడిన బోధన ఉండాలని ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు, విద్యావేత్తలు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. దీంతో విద్యార్థులు వ్యాయామ విద్యకు దూరమవుతున్నారు. ఆటస్థలాలు, సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను సమకూర్చలేని దుస్థితి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు క్రీడా నైపుణ్యమున్నా పైస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్నారు. అంతేగాక విద్యార్థుల్లో శారీరక ఎదుగుదల తగ్గి ఊబకాయులుగా తయారవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం వ్యాయామ విద్యను ప్రాథమిక స్థాయి నుంచే ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడమేగాక, పీఈటీల పోస్టులను పీడీలుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పింది. అది ఎంతవరకు అమలవుతుందో వేచి చూడాల్సిందే.

● క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు

(నల్లగొండ స్పోర్ట్స్)

మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నా వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 544 ఉన్నత పాఠశాలలు, 190 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 312 మంది పీఈటీలు, 69 మంది పీడీలు పని చేస్తున్నారు. ఇంకా 100 వ్యాయామ ఉపాధ్యాయులు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో క్రీడా స్థలాలున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయులు లేక ఆటలకు నోచుకోవడం లేదు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలు 11, జాతీయ స్థాయి పోటీలు 3 నిర్వహించారు. ఇప్పటి వరకు సుమారు 80 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా క్రీడలకు సరైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. కొన్ని క్రీడా సంఘాలు నామమాత్రంగా ఆటలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. డీఎస్ఏకు సరిపడా నిధులు లేకపోవడంతో క్రీడాభివృద్ధి నామ మాత్రంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ ఖేల్ అభియాన్ పథకం కింద జిల్లాలో మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను తయారు చేయాల్సి ఉన్నా నిధులు సరిపడా లేక డీఎస్ఏ ముందుకు వెళ్లలేకపోతోంది. ప్రతి విద్యార్థి నుంచి రూ.10 వసూలు చేసి క్రీడా విషయాలకు ఖర్చు చేయాలని ఆదేశాలున్నా అది అమలు కావడం లేదు.

నల్లగొండ ఇండోర్ స్టేడియం

● 156 పాఠశాలలకు 60మందే పీఈటీలు

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ పాఠశాల స్థాయిలోనే సరైన వసతులు, సదుపాయాలు లేక క్రీడా విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలో 156 ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో సగానికి సగం పాఠశాలలకు ఆట స్థలాలే లేవు. మైదానాలు ఉన్న పాఠశాలల్లో కూడ వాటి అభివృద్ధికి నిధులు లేక ఆటలు ఆడేందుకు అనుకూలంగా లేకుండా పోతున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం విశాలంగా ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షానికి పట్టణంలోని వరద నీరు మైదానాన్ని ముంచెత్తుతోంది. పాఠశాలల్లో మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రిని అందజేసి ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ అమలులోకి తెచ్చిన పైకా పథకం ప్రస్తుతం రద్దయింది. దాని స్థానంలో ఖేలో ఇండియా వచ్చినా ఈ పథకం కింద జిల్లాకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. జిల్లాలో ఇండోర్ క్రీడలను ప్రోత్సహించేందుకు భువనగిరిలో మాత్రమే స్టేడియం ఉండగా, ఆలేరు, చౌటుప్పల్ ఇండోర్ స్టేడియాలు నిర్మాణ దశలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. మోత్కూరు, రామన్నపేట, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు, స్టేడియాలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. జిల్లాలో మొత్తం 156 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా కేవలం 60 మంది మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 80 వ్యాయమ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, 20 ఖాళీగా ఉన్నాయి. 94 పాఠశాలలకు వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుంచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన వాటికి పీఈటీ పోస్టు మంజూరు చేయలేదు.

చిన్న వర్షానికే చెరువును తలపిస్తున్న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం

క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి

ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి. సరైన నిధులు కేటాయించి వసతులు కల్పించాలి. పలు పాఠశాలల్లో ఆట స్థలాలు, పీఈటీల నియామకం తదితర సమస్యలను పరిష్కరించాలి. స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రభుత్వం నిర్వహించిన క్యాలెండర్ ప్రకారమే నిర్వహిస్తున్నాం. ఈ పోటీల్లో ఇప్పటి వరకు 80 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొన్నారు. వారికి ప్రోత్సాహం అవసరం.

- ఎం.నాగిరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

పాఠ్యాంశంగా చేర్చాలి

తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యాయామ విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలి. ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలంటే ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలి. స్టేడియాల కొరత లేకుండా చూడాలి.

- కుంభం నర్సిరెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్షుడు

పోస్టులు భర్తీ చేయాలి

పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ప్రస్తుతానికి విద్యావాలంటీర్లతో భర్తీ చేయాలి. పాఠశాలలకు క్రీడా సామాగ్రిని అందించాలి. వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు క్రీడలు లేక శారీరక ఎదుగుదల తగ్గుతోంది. వ్యాయామ విద్య పీరియడ్స్‌ను తగ్గించకూడదు. ప్రభుత్వం గత ఏడాది జారీ చేసిన జీవోను అమలు చేయాలి.

- జి.వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు

మైదానాల వసతి కల్పించాలి

విద్యార్థులు ఆటలు ఆడుకునే విధంగా అన్ని పాఠశాలలకు మైదాన, ఇతర వసతి కల్పించాలి. ఎన్జీ కళాశాల మైదానంలో విద్యార్థులకు కబడ్డీ వంటి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నా పాఠశాలల్లో ఆ ఆటలు కరువయ్యాయి. పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లి పతకాలు సాధించినా ప్రోత్సాహం ఉండటం లేదు.

- బి.గిరిబాబు, పీఈటీ

● యాదాద్రి సమాచారం

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు)
(115.31 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 324 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 471 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 783.30 అడుగులు

● మూసీ సమాచారం

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640 అడుగులు
ఇన్‌ఫ్లో : 2600 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 300 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 4.99 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 1582 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

ఆటబ్లాక్..!

● **వ్యాయామ ఉపాధ్యాయులు కరువు**

(కలెక్టరేట్, సూర్యాపేట)

పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, సరైన మైదానాలు, సామగ్రి లేక విద్యార్థులకు క్రీడలకు దూరమవుతున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1277 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 1002 ప్రభుత్వ పాఠశాలల్లో 223 ఉన్నత, 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు 275 ఉన్నాయి. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి. కాగా, జిల్లాలో కేవలం 118 పీఈటీ పోస్టులు ఉన్నాయి. అందులో 98 పీఈటీ, 20 పీడీ పోస్టులు. వీటిలో పీఈటీలు 12, ఒక పీడీ పోస్టు ఖాళీగా ఉంది. 189 పాఠశాలలకు పీఈటీలు లేరు. దీంతో జిల్లాలో చాలా పాఠశాలల్లో కొంత మంది పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

అటకెక్కిన క్రీడా శిక్షణ

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలంటే సరైన వసతులు ఉండాలి. కానీ పలు పాఠశాలల్లో మైదానాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, సామగ్రి లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించడం లేదు. పాఠ్యాంశాలు బోధించేందుకు ఉపాధ్యాయులు లేని చోట విద్యావాలంటీర్లను నియమిస్తున్నట్టే వ్యాయామ ఉపాధ్యాయులను సైతం నియమిస్తే పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు అమలయ్యేనా...

పాఠశాలల్లో వ్యాయామ విద్యను పాఠ్యాంశంగా చేయనుండడంతో పీరియడ్స్ తగ్గనున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవో 74 ప్రకారం వారానికి ఆరు వ్యాయామ క్లాసులు నిర్వహించేవారు. ప్రస్తుత ప్రభుత్వం దాన్ని మూడు పీరియడ్లకు కుదించింది. కొత్తగా వ్యాయామ విద్యను ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దాని ప్రకారం జిల్లాలో 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటికి కూడా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాల్సి ఉంది. వ్యాయామ విద్యను ఐదు అంశాలుగా విభజించి ప్రతి విద్యార్థి కనీసం 15 రకాల ఆటల్లో శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందులో ముఖ్యంగా యోగ, మాస్‌డ్రిల్, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, తదితర ఆటలు ఉన్నాయి. ఇవి అమలు కావాలంటే పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, మైదానాలు, సామగ్రి అవసరం. ప్రతి 220 మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో పీడీ పోస్టు, 250 మంది విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టు కోసం గత ఏడాది జీవో జారీ అయినా నేటికీ అది అమలుకు నోచుకోలేదు.

పూర్తి స్థాయిలో లేని వ్యాయామ ఉపాధ్యాయులు

సరైన క్రీడామైదానాలు, సామగ్రి కరువు

నిధులు విడుదల చేయని ప్రభుత్వం

క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకు ఆటపాటలతో కూడిన బోధన ఉండాలని ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు, విద్యావేత్తలు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. దీంతో విద్యార్థులు వ్యాయామ విద్యకు దూరమవుతున్నారు. ఆటస్థలాలు, సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను సమకూర్చలేని దుస్థితి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు క్రీడా నైపుణ్యమున్నా పైస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్నారు. అంతేగాక విద్యార్థుల్లో శారీరక ఎదుగుదల తగ్గి ఊబకాయులుగా తయారవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం వ్యాయామ విద్యను ప్రాథమిక స్థాయి నుంచే ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడమేగాక, పీఈటీల పోస్టులను పీడీలుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పింది. అది ఎంతవరకు అమలవుతుందో వేచి చూడాల్సిందే.

● **క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు**

(నల్లగొండ స్పోర్ట్స్)

మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నా వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 544 ఉన్నత పాఠశాలలు, 190 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 312 మంది పీఈటీలు, 69 మంది పీడీలు పని చేస్తున్నారు. ఇంకా 100 వ్యాయామ ఉపాధ్యాయులు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో క్రీడా స్థలాలున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయులు లేక ఆటలకు నోచుకోవడం లేదు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలు 11, జాతీయ స్థాయి పోటీలు 3 నిర్వహించారు. ఇప్పటి వరకు సుమారు 80 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా క్రీడలకు సరైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. కొన్ని క్రీడా సంఘాలు నామమాత్రంగా ఆటలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. డీఎస్ఏకు సరిపడా నిధులు లేకపోవడంతో క్రీడాభివృద్ధి నామ మాత్రంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ ఖేల్ అభియాన్ పథకం కింద జిల్లాలో మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను తయారు చేయాల్సి ఉన్నా నిధులు సరిపడా లేక డీఎస్ఏ ముందుకు వెళ్లలేకపోతోంది. ప్రతి విద్యార్థి నుంచి రూ.10 వసూలు చేసి క్రీడా విషయాలకు ఖర్చు చేయాలని ఆదేశాలున్నా అది అమలు కావడం లేదు.

నల్లగొండ ఇండోర్ స్టేడియం

● **156 పాఠశాలలకు 60మందే పీఈటీలు**

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ పాఠశాల స్థాయిలోనే సరైన వసతులు, సదుపాయాలు లేక క్రీడా విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలో 156 ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో సగానికి సగం పాఠశాలలకు ఆట స్థలాలే లేవు. మైదానాలు ఉన్న పాఠశాలల్లో కూడ వాటి అభివృద్ధికి నిధులు లేక ఆటలు ఆడేందుకు అనుకూలంగా లేకుండా పోతున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం విశాలంగా ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షానికి పట్టణంలోని వరద నీరు మైదానాన్ని ముంచెత్తుతోంది. పాఠశాలల్లో మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రిని అందజేసి ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ అమలులోకి తెచ్చిన పైకా పథకం ప్రస్తుతం రద్దయింది. దాని స్థానంలో ఖేలో ఇండియా వచ్చినా ఈ పథకం కింద జిల్లాకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. జిల్లాలో ఇండోర్ క్రీడలను ప్రోత్సహించేందుకు భువనగిరిలో మాత్రమే స్టేడియం ఉండగా, ఆలేరు, చౌటుప్పల్ ఇండోర్ స్టేడియాలు నిర్మాణ దశలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. మోత్కూరు, రామన్నపేట, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు, స్టేడియాలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. జిల్లాలో మొత్తం 156 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా కేవలం 60 మంది మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 80 వ్యాయమ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, 20 ఖాళీగా ఉన్నాయి. 94 పాఠశాలలకు వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుంచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన వాటికి పీఈటీ పోస్టు మంజూరు చేయలేదు.

చిన్న వర్షానికే చెరువును తలపిస్తున్న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం

క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి

ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి. సరైన నిధులు కేటాయించి వసతులు కల్పించాలి. పలు పాఠశాలల్లో ఆట స్థలాలు, పీఈటీల నియామకం తదితర సమస్యలను పరిష్కరించాలి. స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రభుత్వం నిర్వహించిన క్యాలెండర్ ప్రకారమే నిర్వహిస్తున్నాం. ఈ పోటీల్లో ఇప్పటి వరకు 80 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొన్నారు. వారికి ప్రోత్సాహం అవసరం.

- ఎం.నాగిరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

పాఠ్యాంశంగా చేర్చాలి

తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యాయామ విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలి. ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలంటే ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలి. స్టేడియాల కొరత లేకుండా చూడాలి.

- కుంభం నర్సిరెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్షుడు

పోస్టులు భర్తీ చేయాలి

పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ప్రస్తుతానికి విద్యావాలంటీర్లతో భర్తీ చేయాలి. పాఠశాలలకు క్రీడా సామాగ్రిని అందించాలి. వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు క్రీడలు లేక శారీరక ఎదుగుదల తగ్గుతోంది. వ్యాయామ విద్య పీరియడ్స్‌ను తగ్గించకూడదు. ప్రభుత్వం గత ఏడాది జారీ చేసిన జీవోను అమలు చేయాలి.

- జి.వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు

మైదానాల వసతి కల్పించాలి

విద్యార్థులు ఆటలు ఆడుకునే విధంగా అన్ని పాఠశాలలకు మైదాన, ఇతర వసతి కల్పించాలి. ఎన్జీ కళాశాల మైదానంలో విద్యార్థులకు కబడ్డీ వంటి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నా పాఠశాలల్లో ఆ ఆటలు కరువయ్యాయి. పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లి పతకాలు సాధించినా ప్రోత్సాహం ఉండటం లేదు.

- బి.గిరిబాబు, పీఈటీ

● **యాదాద్రి సమాచారం**

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● **సాగర్ సమాచారం**

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు)
(115.31 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 324 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 471 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 783.30 అడుగులు

● **మూసీ సమాచారం**

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640 అడుగులు
ఇన్‌ఫ్లో : 2600 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 300 క్యూసెక్కులు

● **పులిచింతల సమాచారం**



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 4.99 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 1582 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● **శాలిగౌరారం ప్రాజెక్టు**

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

సాంకేతికమక

● సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు..
● అలంకార ప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు
● నెరవేరని ఆన్‌లైన్ సమాచార లక్ష్యం
● రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖలకు ట్యాబ్‌ల పంపిణీ
● రెవెన్యూ శాఖకు సాఫ్ట్‌వేరే లేదు..
● వైద్య ఆరోగ్య శాఖలో ప్రాక్టీసుకే పరిమితం
● సమగ్ర రైతు సర్వే మాత్రమే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి, నల్లగొండ)

సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకూ విస్తరించినప్పటికీని ప్రభుత్వ పథకాలు మాత్రం ఇంకా పాత మూస ధోరణిలోనే ప్రజలకు అందే పరిస్థితి ఉంది. ప్రధానంగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బందికి ల్యాప్‌ట్యాబ్‌లు ఇచ్చినప్పటికీ అవి చాలాచోట్ల ఉపయోగం లేని పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన శాఖల్లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, వినూత్న పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో వివరాలను నమోదు చేసి, పారదర్శకత పాటించాలని నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖలో రైతులకు సంబంధించిన సమగ్ర వివరాలు గ్రామాల వారీగా నమోదు, కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాల నమోదు, వ్యవసాయ శాఖలో పంటల సాగు వివరాలు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి వ్యవసాయ విస్తరణ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ కుటుంబ సంక్షేమం, వైద్య సేవలు, రోగనిరోధక టీకాలతో పాటు కేసీఆర్ కిట్స్ పథకంలో గర్భిణుల వివరాలు, మందులు, పౌష్టికాహార పంపిణీ వివరాలు నమోదు చేయడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అయితే వీటి వినియోగంపై సరైన సాంకేతిక సదుపాయాలు, శిక్షణ అందని కారణంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది వద్ద నిరుపయోగంగా ఉండగా.. వ్యవసాయ శాఖలో ఏఈవోలు మాత్రం సమగ్ర రైతు సర్వే నివేదికలను వీటి ద్వారా ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నారు.

సాఫ్ట్‌వేరే లేని రెవెన్యూ శాఖ ట్యాబ్‌లు

రెవెన్యూ శాఖకు సంబంధించిన సమగ్ర వివరాల ఆన్‌లైన్ చేయడమే కాకుండా.. గ్రామస్థాయిలోనే పూర్తి వివరాలు అందుబాటులో ఉంచడానికి గ్రామ రెవెన్యూ అధికారులకు రాష్ట్రవ్యాప్తంగా ట్యాబ్‌లను అందజేశారు. వీటిలో గ్రామ రెవెన్యూ పటం, సర్వే నెంబర్లు, రైతువారీగా భూముల వివరాలు, ప్రభుత్వ, అసైన్డ్ భూములు, పంటల సాగు వివరాలతో పాటు రెవెన్యూ శాఖ ద్వారా ఎంపిక చేస్తున్న కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలనేది లక్ష్యం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి వాటిని ట్యాబ్‌లల్లో నమోదు చేసి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్ చేయడానికి ఈ విధానం తీసుకువచ్చారు. దీనిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మండలాల్లోని 173 రెవెన్యూ క్లస్టర్లలో పనిచేస్తున్న వీఆర్వోలకు, నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లోని 330 మంది వీఆర్వోలకు ట్యాబ్‌లను అందజేశారు. వీటిని వినియోగించే విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిచారు. అయితే వీఆర్వోలకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను వినియోగించడానికి రెవెన్యూ అంశాలకు ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఈ ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ చేయలేదు. అదే విధంగా ఈ ట్యాబ్‌లు పనిచేయడానికి అవసరమైన సిమ్‌కార్డులను, నెట్ కనెక్షన్లను మంజూరు చేయలేదు. దీంతో ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేయడానికి వీఆర్వోలు సంసిద్ధంగా ఉన్నప్పటికీ సాంకేతిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ఉపయోగించలేక పోతున్నామని వీఆర్వోలు అంటున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం అందజేసిన సాఫ్ట్‌వేర్ లేని ట్యాబ్‌తో గ్రామ రెవెన్యూ అధికారి

నెట్ సదుపాయం లేని వైద్య ఆరోగ్య శాఖ ట్యాబ్‌లు

ప్రభుత్వ వైద్యం, కుటుంబ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో వైద్య, ఆరోగ్య శాఖ పనితీరును, పథకాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలోని ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌లను అందజేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 142 ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరి చొప్పున 284 మంది ఏఎన్ఎంలు పనిచేస్తుండగా.. వాటిలో మొదటి ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు అందజేశారు. జిల్లాలో 142 మందికి గాను 122 ట్యాబ్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేశారు. ఇక నల్లగొండ జిల్లాలో బాలస్వస్థ కార్యక్రమంలో పనిచేసే 14 మంది ఏఎన్ఎంలకు మాత్రమే ట్యాబ్‌లను అందజేశారు. వీటిని ఉపయోగించడానికి అనిమోల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నిర్వహించింది. ఈ ట్యాబ్‌లలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం, గర్భిణులు, వారికి వైద్య పరీక్షలు, కేసీఆర్ కిట్స్, తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితి, గ్రామ స్థాయిలో చేపడుతున్న వైద్య సేవలు, రోగులకు అందజేసిన మందుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం తమ వద్ద గల ట్యాబ్‌లకు సిమ్‌కార్డులు, నెట్ కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో ఆరోగ్య కార్యకర్తలు తమ వద్ద గల ట్యాబ్‌లతో సేకరించిన సమాచారంతో ప్రాక్టీస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. గ్రామాల్లో సేకరించిన సమాచారం ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆన్‌లైన్‌లో అందుబాటులో తీసుకురావడానికి సదుపాయాలు అందుబాటులో లేవని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంటున్నారు.

సమగ్ర రైతు సర్వే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

భూమి వివరాలు, పంటల సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే అంశాలను పొందుపర్చడానికి ప్రభుత్వం వ్యవసాయ శాఖలోని విస్తరణ అధికారులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 55మంది ఏఈవో పోస్టులు ఉండగా.. పూర్తిస్థాయిలో ట్యాబ్‌లు అందజేశారు. నల్లగొండ జిల్లాలో 112 మంది ఏఈవోలకు అందజేశారు. అయితే ఈ ట్యాబ్‌లకు మా భూమి- మా పంట ప్రత్యేక యాప్ ఇన్‌స్టాలేషన్ చేయడంతో ప్రస్తుతానికి సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ట్యాబ్‌ల వినియోగానికి ప్రభుత్వం సిమ్ కార్డులు కాని, నెట్ కనెక్షన్లు మంజూరు చేయకపోవడంతో వ్యవసాయ విస్తరణ అధికారులే తమ సొంత ఖర్చుతో ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేస్తున్నారు.

యాదాద్రిలో రామలింగేశ్వరుడికి విశేష పూజలు

యాదాద్రి టౌన్ : హరిహర క్షేత్రంగా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం కొండపైన కొలువుదీరిన పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి విశేష పూజలు కొనసాగాయి. వేకువజామున శివాలయంలో పరమేశ్వరుడికి ఆస్థాన పరంగా నిత్యపూజలు నిర్వహించారు. ఉప ఆలయంలో చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి, బిల్వపత్రాలతో అర్చనలు జరిపారు. గణపతి, కుమారస్వామి, పార్వతి అమ్మవారికి స్మార్త సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముక్కంటిని కొలుస్తూ భక్తులు అష్టోత్తర పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభువులు, బాలాలయ కవచమూర్తులకు నిత్యారాధనలు నిర్వహించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులను అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శన హోమం చేసి నిత్య కల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. ఆలయ వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతపూజలు సంప్రదాయరీతిలో జరిగాయి.

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నిత్య ఆదాయం రూ.7.52లక్షలు

స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.7,52,730 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.60,310, ప్రత్యేక దర్శనాల ద్వారా 1,04,600, వ్రతపూజల ద్వారా 50,000, కల్యాణకట్ట ద్వారా 24,000, గదుల విచారణ శాఖ ద్వారా 50,150, ప్రసాదాల విక్రయం ద్వారా 3,43,920, శాశ్వతపూజల ద్వారా రూ.12,616 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

బాలాలయంలో స్వామి నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పూజారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సాంకేతికమక

- సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు..
- అలంకార ప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు
- నెరవేరని ఆన్‌లైన్ సమాచార లక్ష్యం
- రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖలకు ట్యాబ్‌ల పంపిణీ
- రెవెన్యూ శాఖకు సాఫ్ట్‌వేరే లేదు..
- వైద్య ఆరోగ్య శాఖలో ప్రాక్టీసుకే పరిమితం
- సమగ్ర రైతు సర్వే మాత్రమే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి, నల్లగొండ)

సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకూ విస్తరించినప్పటికీని ప్రభుత్వ పథకాలు మాత్రం ఇంకా పాత మూస ధోరణిలోనే ప్రజలకు అందే పరిస్థితి ఉంది. ప్రధానంగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బందికి ల్యాప్‌ట్యాబ్‌లు ఇచ్చినప్పటికీ అవి చాలాచోట్ల ఉపయోగం లేని పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన శాఖల్లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, వినూత్న పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో వివరాలను నమోదు చేసి, పారదర్శకత పాటించాలని నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖలో రైతులకు సంబంధించిన సమగ్ర వివరాలు గ్రామాల వారీగా నమోదు, కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాల నమోదు, వ్యవసాయ శాఖలో పంటల సాగు వివరాలు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి వ్యవసాయ విస్తరణ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ కుటుంబ సంక్షేమం, వైద్య సేవలు, రోగనిరోధక టీకాలతో పాటు కేసీఆర్ కిట్స్ పథకంలో గర్భిణుల వివరాలు, మందులు, పౌష్టికాహార పంపిణీ వివరాలు నమోదు చేయడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అయితే వీటి వినియోగంపై సరైన సాంకేతిక సదుపాయాలు, శిక్షణ అందని కారణంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది వద్ద నిరుపయోగంగా ఉండగా.. వ్యవసాయ శాఖలో ఏఈవోలు మాత్రం సమగ్ర రైతు సర్వే నివేదికలను వీటి ద్వారా ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నారు.

సాఫ్ట్‌వేరే లేని రెవెన్యూ శాఖ ట్యాబ్‌లు

రెవెన్యూ శాఖకు సంబంధించిన సమగ్ర వివరాల ఆన్‌లైన్ చేయడమే కాకుండా.. గ్రామస్థాయిలోనే పూర్తి వివరాలు అందుబాటులో ఉంచడానికి గ్రామ రెవెన్యూ అధికారులకు రాష్ట్రవ్యాప్తంగా ట్యాబ్‌లను అందజేశారు. వీటిలో గ్రామ రెవెన్యూ పటం, సర్వే నెంబర్లు, రైతువారీగా భూముల వివరాలు, ప్రభుత్వ, అసైన్డ్ భూములు, పంటల సాగు వివరాలతో పాటు రెవెన్యూ శాఖ ద్వారా ఎంపిక చేస్తున్న కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలనేది లక్ష్యం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి వాటిని ట్యాబ్‌లల్లో నమోదు చేసి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్ చేయడానికి ఈ విధానం తీసుకువచ్చారు. దీనిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మండలాల్లోని 173 రెవెన్యూ క్లస్టర్లలో పనిచేస్తున్న వీఆర్వోలకు, నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లోని 330 మంది వీఆర్వోలకు ట్యాబ్‌లను అందజేశారు. వీటిని వినియోగించే విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిచారు. అయితే వీఆర్వోలకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను వినియోగించడానికి రెవెన్యూ అంశాలకు ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఈ ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ చేయలేదు. అదే విధంగా ఈ ట్యాబ్‌లు పనిచేయడానికి అవసరమైన సిమ్‌కార్డులను, నెట్ కనెక్షన్లను మంజూరు చేయలేదు. దీంతో ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేయడానికి వీఆర్వోలు సంసిద్ధంగా ఉన్నప్పటికీ సాంకేతిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ఉపయోగించలేక పోతున్నామని వీఆర్వోలు అంటున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం అందజేసిన సాఫ్ట్‌వేర్ లేని ట్యాబ్‌తో గ్రామ రెవెన్యూ అధికారి

సమగ్ర రైతు సర్వే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

భూమి వివరాలు, పంటల సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే అంశాలను పొందుపర్చడానికి ప్రభుత్వం వ్యవసాయ శాఖలోని విస్తరణ అధికారులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 55మంది ఏఈవో పోస్టులు ఉండగా.. పూర్తిస్థాయిలో ట్యాబ్‌లు అందజేశారు. నల్లగొండ జిల్లాలో 112 మంది ఏఈవోలకు అందజేశారు. అయితే ఈ ట్యాబ్‌లకు మా భూమి- మా పంట ప్రత్యేక యాప్ ఇన్‌స్టాలేషన్ చేయడంతో ప్రస్తుతానికి సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ట్యాబ్‌ల వినియోగానికి ప్రభుత్వం సిమ్ కార్డులు కాని, నెట్ కనెక్షన్లు మంజూరు చేయకపోవడంతో వ్యవసాయ విస్తరణ అధికారులే తమ సొంత ఖర్చుతో ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేస్తున్నారు.

నెట్ సదుపాయం లేని వైద్య ఆరోగ్య శాఖ ట్యాబ్‌లు

ప్రభుత్వ వైద్యం, కుటుంబ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో వైద్య, ఆరోగ్య శాఖ పనితీరును, పథకాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలోని ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌లను అందజేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 142 ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరి చొప్పున 284 మంది ఏఎన్ఎంలు పనిచేస్తుండగా.. వాటిలో మొదటి ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు అందజేశారు. జిల్లాలో 142 మందికి గాను 122 ట్యాబ్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేశారు. ఇక నల్లగొండ జిల్లాలో బాలస్వస్థ కార్యక్రమంలో పనిచేసే 14 మంది ఏఎన్ఎంలకు మాత్రమే ట్యాబ్‌లను అందజేశారు. వీటిని ఉపయోగించడానికి అనిమోల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నిర్వహించింది. ఈ ట్యాబ్‌లలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం, గర్భిణులు, వారికి వైద్య పరీక్షలు, కేసీఆర్ కిట్స్, తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితి, గ్రామ స్థాయిలో చేపడుతున్న వైద్య సేవలు, రోగులకు అందజేసిన మందుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం తమ వద్ద గల ట్యాబ్‌లకు సిమ్‌కార్డులు, నెట్ కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో ఆరోగ్య కార్యకర్తలు తమ వద్ద గల ట్యాబ్‌లతో సేకరించిన సమాచారంతో ప్రాక్టీస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. గ్రామాల్లో సేకరించిన సమాచారం ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆన్‌లైన్‌లో అందుబాటులో తీసుకురావడానికి సదుపాయాలు అందుబాటులో లేవని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంటున్నారు.

యాదాద్రిలో రామలింగేశ్వరుడికి విశేష పూజలు

యాదాద్రి టౌన్ : హరిహర క్షేత్రంగా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం కొండపైన కొలువుదీరిన పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి విశేష పూజలు కొనసాగాయి. వేకువజామున శివాలయంలో పరమేశ్వరుడికి ఆస్థాన పరంగా నిత్యపూజలు నిర్వహించారు. ఉప ఆలయంలో చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి, బిల్వపత్రాలతో అర్చనలు జరిపారు. గణపతి, కుమారస్వామి, పార్వతి అమ్మవారికి స్మార్త సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముక్కంటిని కొలుస్తూ భక్తులు అష్టోత్తర పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభువులు, బాలాలయ కవచమూర్తులకు నిత్యారాధనలు నిర్వహించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులను అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శన హోమం చేసి నిత్య కల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. ఆలయ వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతపూజలు సంప్రదాయరీతిలో జరిగాయి.

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

బాలాలయంలో స్వామి నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పూజారులు

నిత్య ఆదాయం రూ.7.52లక్షలు

స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.7,52,730 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.60,310, ప్రత్యేక దర్శనాల ద్వారా 1,04,600, వ్రతపూజల ద్వారా 50,000, కల్యాణకట్ట ద్వారా 24,000, గదుల విచారణ శాఖ ద్వారా 50,150, ప్రసాదాల విక్రయం ద్వారా 3,43,920, శాశ్వతపూజల ద్వారా రూ.12,616 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
